RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :282 శనివారం , ఫిబ్రవరి 07, 2026, పేజీలు -20 వెల :5/-

## చర్లపల్లి జైలులో పెట్టకుండా ఎవరు కాపాడుతున్నారు



కేసీఆర్ కాళేశ్వరాన్ని ఏటీఎంగా మార్చుకున్నారని స్వయంగా ప్రధాని మోదీ, అమిత్ షా అన్నారు. మాకు అవకాశం ఇస్తే 48 గంటల్లో కేసీఆర్‌ను జైలులో పెడతామని కిషన్ రెడ్డి అన్నారు. మరి కేసీఆర్, హరీష్ రావును చర్లపల్లి జైలులో పెట్టకుండా ఎవరు కాపాడుతున్నారు-సీఎం రేవంత్ రెడ్డి

## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం

- కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబ శ్రీ' తరహా పథకం తెస్తున్నామన్న సీతక్క
- సర్వే చేయించి పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామన్న మంత్రి
- ప్రతి పేద కుటుంబానికి సాయం అందిస్తామని వెల్లడి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరించి ఈ పథకానికి రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. కేరళలో ఒక సర్వే నిర్వహించారని... దాని ద్వారా 65 వేల మంది పేదలను గుర్తించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని సీతక్క తెలిపారు. అదే తరహాలో తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సర్వే చేయించి, పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి తగిన సాయం అందిస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడినా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి

## - అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు -మిగతా2లో



## రెపోరేట్‌లో కానరాని మార్పులు

### యథాతథంగా ద్రవ్యపరపతి విధానం

### ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచి ంది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన - మిగతా2లో



2లో

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

### ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీామీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం. అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ శాసన సభాపక్ష ఉపనేత -మిగతా2లో





## 12న దేశవ్యాప్త కార్మిక సమ్మె

### విజయవంతానికి కృషి చేద్దామన్న దాస్యం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఈనెల 12న జరిగే కార్మిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ -మిగతా2లో

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

### కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై పార్టీ - మిగతా2లో




## తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు - మిగతా2లో

## మిర్చి రైతులకు మంచి రోజులు

### వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచి రోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకు తున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి - మిగతా2లో



## మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

### పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
### కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
### మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో - మిగతా12లో






## ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

### ప్రశాంత్ కిశోర్‌కు చీఫ్ జస్టిస్ చురకలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆపార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయ - మిగతా2లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పై విచారణ తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు తుది గడువు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫిరాయింపు ఎమ్మెల్యేల పై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్ పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. పార్టీ - మిగతా2లో



## రెపోరేట్‌లో కానరాని మార్పులు

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

## 12న దేశవ్యాప్త కార్మిక సమ్మె

-మొదటిపేజీ తరువాయి

కార్మిక సంఘాల ఉమ్మడి సన్నాహక సమావేశాన్ని శుక్రవారం హనుమకొండ అశోకా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్ర భుత్వం రైతు, కార్మిక, ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మికులకు, ఉద్యోగులకు పనిభారం పెంచి, వేతనాలు తగ్గించి శ్రమ దోపిడీ చేసేందుకు పెట్టుబడిదారుల కుట్రలకు కేంద్రం వత్తాసు పలుకుతూ నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని వివరించారు. రైతుల స్ఫూర్తితో కార్మికులు హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. అసంఘటిత, సంఘటిత కార్మిక సంఘాలన్ని కలిసి ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ, బీఆర్టీయూ, టీఎస్టీయూసీ, ఐఎఫ్ టీయూ, ఏఐసీటీయూ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

-మొదటిపేజీ తరువాయి

ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ఫారమ్‌లు దాఖలు చేయగా,స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది.

## మిర్చి రైతులకు మంచి రోజులు

-మొదటిపేజీ తరువాయి

గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పై విచారణ..

## తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు తుది గడువు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు,ఈసారి మరింత కఠినంగా వ్యవహరి ంచింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు. ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

# కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

-మొదటిపేజీ తరువాయి

మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నా న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

-మొదటిపేజీ తరువాయి

ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో,తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి. ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# ప్రజలే మిమ్ములను వద్దనుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్నారు

- కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో షబ్బీర్ అలీ సవాల్

కామారెడ్డి, ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రత్యర్థులు, ప్రస్తుత ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యేలకు ప్రభుత్వ సలహాదారుషబ్బీర్ అలీసూటి ప్రశ్నలు సంధించారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని 18, 41, 42, 43, 48, 49 వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం ఉధృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీలపై విమర్శల బాణాలు ఎక్కు పెట్టారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ

దమ్ముంటే సమాధానం చెప్పండి ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండున్నర ఏళ్లలో కామారెడ్డికి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా? ప్రజలు నిలదీస్తుంటే సమాధానం లేక తప్పించుకు తిరుగుతున్నారు.

**అభివృద్ధి అంటే ఏంటి?**

రోడ్లు వేయడం, డ్రైనేజీలు కట్టడం, నీటి సరఫరా చేయడం, పట్టణ పారిశుధ్యం, స్ట్రీట్ లైట్లు వేయడం అభివృద్ధి కాదట! మరి ఇంకేది అభివృద్ధి? ఎన్నికల్లో గెలిచి ప్రజలకు కనపడకుండా పారిపోవడమే మీ దృష్టిలో అభివృద్ధి నా మేము ఈ గడ్డపై చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం. ఆ ధైర్యంతోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నాం. అవినీతిపై సవాల్: కరప్షన్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు. మీ గత చరిత్ర అంతా అవినీతిమయం. దాన్ని నిరూపించే బాధ్యత మాది. నిజాయితీకి నిలువుటద్దం: షబ్బీర్ అలీ హామీ, సాధ్యమైన పనులకి హామీ ఇస్తా అమలు చేసి చూపిస్తా. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఎవరైనా అవినీతికి పాల్పడితే, వెంటనే నా దృష్టికి తీసుకురండి. వారిని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద నిలబెట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నాం . ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. గృహ జ్యోతి: ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్లు: ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి అని షబ్బీర్ అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే అభ్యర్థిని గెలిపించుకోవాలి

- సైన్య సేన ప్రతినిధి ఎర్రోళ్ల నరేష్

కామారెడ్డి ,ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజాసేవే లక్ష్యంగా నీతి నిజాయితీగా పనిచేసే అభ్యర్థిని గెలిపించుకోవాలని కామారెడ్డి చెందిన సైన్యసేన ప్రతినిధి ఎర్రోళ్ల నరేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు చాలా విలువైనది అందుకని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఆలోచించి అభివృద్ధి కోసం పాటుపడే అభ్యర్థిని ఎన్నుకోవాలని ఓటరులను ఆయన కోరారు. అది ఓటు పవర్ మీ తాగుడుకి తినుడికి పైసలకు అమ్ముడు పోతే ఓటు హక్కును మీరు తాకంటూ పెట్టి తమ భవిషత్తును తామే నాశనం చేసుకుంటున్నాము ఆలోచన చేయండి పార్టీలు కదా మంచి చేసే నాయకులు కావాలి సమస్య ను చెప్పగానే తొందరగా పరిష్కారం చేసే నాయకులు కావాలి అంతే కానీ కులపోడు అని మా పాలోడు అని ఓటు వేసి మంచే చేసె నాయకులు ఉండాలే మీ మీద 20 లక్షలు 30 లక్షలు మీ మీద పెట్టుబడి పెడుతున్నారు అంటే ఒకసారి అర్థం చేసుకోండి నిజమైన ప్రజాసేవ చేసేవాడు ఒక రూపాయి కూడా ఖర్చు చేయకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంది ప్రజా సమస్యలను తెలుసుకుని అభివృద్ధి చేసే నాయకుడు అనుకుంటే గల్లీ బాగుపడుతుంది అంతేగాని మీ పైన 20 లక్షలు 30 లక్షలు తాగుడు బిరియాని మందు ఇలాంటివి తీసుకొని అతనికి ఓటేస్తే తప్పకుండా అతని పెట్టుబడిని తీసుకోవాలి కదా ఎందుకంటే మిమ్మల్ని కొనుకుంటున్నాడు ఓటు అడుగుతలేడు ఓటు విలువ కొందరు నాయకులు మర్చిపోయారు ఓటు విలు వ ప్రజలు మేము డబ్బులకు అమ్ముడుపోయి మనుషులం కాదు ఓటు హక్కు అనేది మా బాధ్యత మా హక్కు మా గల్లీని ఎవరైతే అభివృద్ధి చేస్తారో అలాంటి నాయకున్ని ఉంటాము అంతేకా నీ డబ్బులు అమ్ముడుపోయే మనుషులం కాదని చాటి చెప్తే ఎంతైనా ఉంది ఇచ్చిన ఈ అవకాశం మళ్లీ ఐదు సంవత్సరాల దాకా దొరకదు దయచేసి ఇక విలువైన ఓటును అమ్ముకోకుండా మంచి చేసే నాయకున్ని ఎన్నుకొని నీకు గల్లీని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

# 23వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తా

- వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తా ఆశీర్వదించండి.
- హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు

కోదాడ: ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక)



మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి కృషి చేస్తానని 23 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. 23 వ వార్డులో గడపగడపకు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంసందర్భంగా 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థ వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలుగా కృషి చేస్తానని ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు 23 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు గతంలో వార్డు సభ్యులుగా నా భర్త స్వర్గీయ వాడపల్లి వెంకటేశ్వర్లు ఎంతో అభివృద్ధి చేశారని ఆమె గుర్తు చేశారు కావున ప్రతి ఒక్కరు హస్తం గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వాడపల్లి స్టాలిన్ రాయపూడి వెంకట నారాయణ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 29వ వార్డు అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం మేదర లలిత

కోదాడ: ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక)



మున్సిపల్ పరిధిలోని 29వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి మీ సేవకురాలిగా మీ అమూల్యమైన ఓటు సహకారంతో కౌన్సిలర్ గా విజయం సాధించి వార్డును మరింత అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ 29 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మేదర లలిత అన్నారు. శుక్రవారం వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వార్డులోని అనేక సమస్యలను పరిష్కరించామని గుర్తు చేశారు.మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నాయకత్వంలో డ్రైనేజీ వ్యవస్థ అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు. వార్డు ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.మున్సిపల్ అధికారుల పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డుని అభివృద్ధి చేస్తానని తెలిపారు. 29 వ వార్డ్ లో ఉన్న అనేక మౌలిక సదుపాయాలను వార్డు పరిశుభ్రత, మంచినీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజ్ ,నూతన సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి వార్డు అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు తెలిపిన మీస రమాదేవి భీరయ్య

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి6(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల (2026)సందర్భంలో మీస రమాదేవి పోటీ నుండి తప్పుకున్నట్లు, నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు అధికారికంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నుండి బి ఫ్రామ్ రాకపోవడం తో నా నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు చెప్పారు.నాకు బి ఫ్రామ్ రాకపోయినా పార్టీ కోసం కష్ట పడుతాను అని,కాంగ్రెస్ పార్టీ కి నా పూర్తి మద్దతు తెలుపుతున్నని అన్నారు.48 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుపు కోసం నా వంతు కృషి చేస్తా అని అన్నారు.

## ఆపరేషన్ కోసం 8 వేల ఆర్థిక సహాయం అందజేత

కామారెడ్డి, ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండల కేంద్రంలోని పద్మశాలి కులంకు చెందిన శివరాత్రి మహతి అనే అమ్మాయికి అపెండిసైటిస్ సర్జరీ చేయాలని డాక్టర్లు చెప్పారు. అమ్మాయి నాన్నగత కొంతకాలం ముందే మరణించారు. ఆమె నిరుపేద అమ్మాయి వాళ్ళ అమ్మగారు సర్జరీ చేయించలేని పరిస్థితి వారి కుటుంబంకు కామారెడ్డి డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తుమ్మ మచ్చేందర్ చందుపట్ల శ్రీహరి చందుపట్ల నవీన్ కుమార్ చందుపట్ల పురుషోత్తం చందుపట్ల విష్ణు చందుపట్ల నర్సింలు చందుపట్ల శ్రీకాంత్ ముందుకు వచ్చి 8000 రూపాయలు ఇచ్చి వారి మానవత్వంను చూపారు.

## 16 వార్డు గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖాజా ఎజాసోద్దీన్ మహమ్మద్.

కోదాడ : ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక)



16 వ వార్డు గడప గడప ప్రచారంలో కాంగ్రెస్పార్టీ అభ్యర్థి ఖాజా ఎజాసోద్దీన్ మహమ్మద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజాసోద్దీన్ మాట్లాడు తూ. వార్డులో ఉన్న సమస్యలపై డ్రైనేజీ, మంచినీటి, సిసి రోడ్ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ఒక్కసారి నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు హస్తము గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించ గలరని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా ఒకటో వార్డు

- బిఆర్ఎస్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్



ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక)

మన 1వ వార్డు అభివృద్ధి కోసం, మీ సేవ కోసం.. మీ ఇంటి ఆడబిడ్డగా నేను మీ ముందుకు వస్తున్న పార్టీ బి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, వార్డులో ఉన్న సమస్యలు నాకు తెలుసు. వాటిని పరిష్కరించే చిత్తశుద్ధి నాకు ఉంది. మున్సిపాలిటీలో మన వార్డు బలంగా వినిపించడానికి, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించడానికి సిద్ధంగా ఉన్నాను. నా విన్నపం యువతకు అవకాశం ఇవ్వండి.. వార్డు రూపురేఖలు మార్చే బాధ్యత నాది. మీ ఓటు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, మన వార్డు భవిష్యత్తుకు పునాది. ఎన్నికల తేదీ వచ్చే ఫిబ్రవరి 11 నాడు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో.. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి, నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మీ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా 8వ వార్డు

- బిజెపి అభ్యర్థి బోడ ఆంజనేయులు



ఫిబ్రవరి 06(తెలంగాణ పత్రిక)

మన 8 వ వార్డు అభివృద్ధి కోసం, మీ సేవ కోసం.. మీ ఇంటి ఆడబిడ్డగా నేను మీ ముందుకు వస్తున్నాను. భారతీయ జనతా పార్టీ బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బోడ ఆంజనేయులు వార్డులో ఉన్న సమస్యలు నాకు తెలుసు. వాటిని పరిష్కరించే చిత్తశుద్ధి నాకు ఉంది. మున్సిపాలిటీలో మన వార్డు బలంగా వినిపించడానికి, సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించడానికి సిద్ధంగా ఉన్నాను.నా విన్నపం యువతకు అవకాశం ఇవ్వండి.. వార్డు రూపురేఖలు మార్చే బాధ్యత నాది. మీ ఓటు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, మన వార్డు భవిష్యత్తుకు పునాది. ఎన్నికల తేదీ వచ్చే ఫిబ్రవరి 11 నాడు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో.. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి, నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మీ సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..

## భిక్కనూరు ఛాంపియన్లకు ఘన సన్మానం సర్పంచ్ రేఖ



భిక్కనూరు ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రనికి చెందిన గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా స్థాయికి ఎంపిక కావడం భిక్కనూరు గడ్డకే గర్వకారణమని సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్ కొనియాడారు. వివిధ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు శుక్రవారం భిక్కనూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు క్రీడాకారులందరికీ క్రీడా దుస్తులను(టీ-షర్టు)స్వయంగా అందజేశారు.

**ప్రతిభకు పట్టాభిషేకం**

కేవలం జిల్లా స్థాయికి ఎంపికైన వారికే కాకుండా, మండల మరియు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన ప్రతి ఒక్క క్రీడాకారుడికి టీ-షర్టను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం నింపడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని, ప్రతిభ ఎక్కడున్నా గుర్తిస్తామని స్పష్టం చేశారు.

**జిల్లా స్థాయికి ఎంపికైన ఆణిముత్యాలు:**

అసెంబ్లీ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికై, గ్రామానికి కీర్తి తెచ్చిన కింది క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు: కబడ్డీ విభాగం: భాస్కర్, ప్రశాంత్, రాకేష్, ప్రకాష్. అథ్లెటిక్స్ విభాగం: నందిని, నిరీక్షణ, శ్రీవిద్య, భరత్, భాస్కర్. "క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి. క్రీడాకారులకు మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్,కోచ్ కర్రోల్ల మహేష్, ఇతర పాలకవర్గ సభ్యులు మరియు బాల క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ లో హెల్త్ క్యాంపు



భిక్కనూరు ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతిని)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బీసీ హాస్టల్‌ను డాక్టర్ దివ్య సందర్శించి విద్యార్థులందరి నీ పరిశీలించి సీజనల్ వ్యాధులు దగ్గు,జ్వరము, గొంతునొప్పి,జలుబు,చర్మ సంబంధిత వ్యాధులకు చికిత్సను అందించారు, డాక్టర్ మాట్లాడుతు శారీరక శుభ్రతను పాటించడం వల్ల లభించే ప్రయోజనాలు, సిజనాల వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, పౌష్టికాహారం యొక్క విలువలను తెలియ పరిచారు, ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ నిర్వాహకురాలు సునీత, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్త హెల్త్ అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.

## ఇస్నాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో ఉద్రిక్తత

- కాంగ్రెస్ ప్రచారాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్ అనుచరులు
- పోస్టర్లు చింపివేత.. పోలీసులకు ఫిర్యాదు



పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డులో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి శోభా కృష్ణారెడ్డి నిర్వహిస్తున్న ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన అనుచరులు అడ్డుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రచార వాహనాలను అడ్డుకోవడం, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు చింపివేయడం, కార్యకర్తలను బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఘటన పై స్పందించిన కాంగ్రెస్ అభ్యర్థి శోభా కృష్ణారెడ్డి, ప్రజాస్వామ్య పద్ధతి లో సాగుతున్న తమ ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారని ఆరోపించారు. పోస్టర్లు చింపివేసిన ఫోటోలు, ప్రచారాన్ని అడ్డుకున్న విజువల్స్ ను ఆధారాలుగా సమర్పిస్తూ పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# చండూరు మున్సిపాలిటీలో రాజగోపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం

- అధికారం లేని ప్రత్యర్థులతో అభివృద్ధి సాధ్యమా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చండూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6

అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే: మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల వేళ స్వతంత్రుల ముసుగులో వచ్చే కొత్త అవతారాలను నమ్మవద్దు.. సన్నిహితుడిని" అంటూ మీ ముందుకు వచ్చే వారు ఎవరికీ దగ్గర కాదు" అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్పష్టం చేశారు. చండూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలు వార్డులలో తిరుగుతూ నిర్వహించిన రోడ్ షోలలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రాజకీయ లబ్ది కోసం సొంత మనుషులమని చెప్పుకునే వారి పట్ల కార్యకర్తలు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అధికారం లేని వారికి ఓటెందుకు? ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. "ప్రభుత్వం మనది, అధికారం మనది. అభివృద్ధి చేసే సత్తా కూడా మనకే ఉంది. కనీసం అధికారం చేతిలో లేని ప్రత్యర్థులు ప్రజలకు ఏం చేస్తారు? వారు ఏ విధంగా అభివృద్ధిని తీసుకువస్తారు?" అని అన్నారు. అభివృద్ధి చేయాలన్నా, నిధులు తేవాలన్నా అది అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు. ఇండ్లు ఇచ్చేది నేనే.. పట్టాలు ఇచ్చేది నేనే!గుర్తు చేస్తూ, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే అధికారం తనకు ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



అధికారం మన దగ్గర ఉన్నప్పుడు ప్రత్యర్థుల మాటలకు తావులేదని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సైనికుల్లా కదలండి. కాంగ్రెస్- సీపీఎం కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కార్యకర్త ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. స్వతంత్రుల ముసుగులో వస్తున్న మోసకారి శక్తులకు ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి, చండూర్ పై హస్తం జెండా ఎగురవేయాలని రాజగోపాల్ రెడ్డి, పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో మహిళలు కీలకం కావాలి

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి5(తెలంగాణ పత్రిక)

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని మానకొండూర్ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ కోరారు. నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లిలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి మమత-మల్లేశంగౌడ్ తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ మహిళ సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు ఆదరించాలని, ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించుకోవడం ద్వారా తమ అభిమానాన్ని మహిళలు చాటుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని, మహిళా అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళ సాధికారత దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు అండగా నిలిచి, మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల రూపంలో తమ మద్దతును తెలియజేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత గెలుపు ఖాయమని తెలుస్తోందని, పోలింగ్ జరిగే రోజు వరకూ ఇదే ఉత్సాహంతో కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ అభ్యర్థి మమతను గెలిపించుకోవాలని డాక్టర్ అనూరాధ కోరారు. ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, గెలుపు లక్ష్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని, పోలింగ్ వరకూ మహిళలు ముఖ్యంగా పార్టీశ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశాన్ని తనకు కల్పించాలని కోరారు.



స్థానికురాలినైన తనను ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడతానన్నారు. సదాశయంతో ఎన్నికల బరిలోకి దిగానని, ఈ ఎన్నికల్లో కార్పొరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా సదాశివపల్లి గ్రామస్తులు తమ ఐక్యత చాటాలని మమత కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మానకొండూర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, పార్టీ నాయకులు రామిడి తిరుపతి, సాదవేణి సత్తయ్య, సింగిరెడ్డి అనంతరెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి,ఏనుగు ఎల్లారెడ్డి, ఏనుగు కోటి, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి,సింగిరెడ్డి మల్లారెడ్డి, బండి చంద్రయ్య, ఎండీ బాబు, నాగెల్లి నర్సయ్య, లచ్చయ్య, కందుకూరి వెంకటస్వామి, కౌటం కిషన్, భాస్కర్ తోపాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిన మోడీ సర్కార్

- మత్స్యకారులకు రాష్ట్ర బడ్జెట్ లో 5 వేల కోట్లు కేటాయించాలి
- గోరెంకల నర్సింహా

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక.



కేంద్ర బడ్జెట్ లో మోడీ సర్కార్ మత్స్యకారులను విస్మరించిదని దేశ బడ్జెట్ లో మత్స్యకారులకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, రాష్ట్ర బడ్జెట్ లో 5వేల కోట్ల కేటాయించాలి. ఉచిత చేప పిల్లలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందినదని, ,ప్రతి సోసైటీకి 10 లక్షలు రూపాయలు ఆర్థిక సహాయం చేయాలనీ టి ఎం కే ఎం కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా శంషాబాద్ మండల కేంద్రం లోని వైఎస్ ఫిష్ మార్ట్ లో జిల్లా అధ్యక్షులు నీరటి మల్లేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో అన్నారు. అనంతరం జిల్లా క్యాలెండర్, డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలనీ అన్నారు లేదంటే భవిష్యత్ లో మత్స్యకారులను ఐక్యశీ చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. రాష్ట్రశీ లోని మత్స్యకారుల మత్స్యవృత్తి రక్షణ- మత్స్యకారుల సంక్షేమం- సామాజిక భద్రతకై కేంద్ర, రాష్ట్ర ప్రభూత్వాలు బడ్జెట్లో 5 వేల కోట్లు కేటాయించి, ఖర్చు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అర్భటంగా 123 కోట్ల రూపాయలు ఉచిత చేప పిల్లల పంపిణి కోసం కేటాయించామని చెప్పి జిల్లలో 20 శాతం కూడా సప్లై చేయకపోవడం విడ్డురంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా చేప పిల్లలు ఇవ్వని ప్రతీ మత్స్య సొసైటీకి వెంటనే అ డబ్బులను సోసైటీ అకౌంట్స్ లో నగదు జమ చేయాలన్నారు,అదే విధంగా మా సంఘం పోరాటాల ఫలితంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడలో 10 ఎకరాల స్థలం కేటాయించి 47 కోట్లతో చేపల మార్కెట్ నిర్మిస్తామని ప్రకటించిందే కానీ అమలుకు నొచుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి పనులు ప్రారంభం కాలేదని ఏద్దేవా చేశారు. వెంటనే పనులు ప్రారంభం చేయాలనీ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట క్రింద ఉన్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని అనవసరంగా కూల్చివేశారని దానిని వెంటనే పునరుద్ధరణ చేయాలనీ అన్నారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు 5వేల వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలి. మత్స్యకారుల జీవిత భద్రతకు ఇన్సూరెన్సు, ఎక్స్ గ్రేషియో రూ, 20 లక్షలు పెంచాలి.సహజమరణానికి కూడా వర్తింప చేయాలి,తక్షణం ఆర్థిక సహాయం రూపాయలు 2 లక్షలు ఇవ్వాలి.పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే ఇవ్వాలి,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతీ అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో 1 ఎకరం స్థలం కేటాయించి హోల్ సేల్, రిటైల్ చేపల మార్కెట్లు నిర్మించాలి- మత్స్యసంపదకు గిట్టుబాటు ధర కల్పించాలి. అదేవిదంగా మోహినాబాద్‌లోని ఆజీజ్ నగర్‌లో నూతనంగా నిర్మించే వ్యవసాయం మార్కెట్‌లో 20 ఎకరాలు స్థలం కేటాయించి అత్యదును తణమైన హోల్ సెల్, రిటైల్ చేపల మార్కెట్ నిర్మించాలని,ప్రతి మత్య సొసైటికి రూ, 10లక్షలు ఆర్థిక సహాయం చేయాలి.చెరువులు, కుంటలు కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలి.శాటిలైట్ ద్వారా సర్వే చేసి ఎఫ్ టీఎల్ హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలి,మత్స్య మిత్ర మహిళా గ్రూపుల స్కీమ్ పునరుద్ధరించాలి. ప్రతి గ్రూపుకు రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం చేయాలి.ప్రతి మత్యకార గ్రామంలో రూ 20 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మించాలి, ఇబ్రహీంపట్నంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పునః నిర్మించాలి, నర్సాప్పగూడ, వెలిజాల పెద్ద చెరువుల క్రింద నూతన చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు నిర్మించాలి. వాటికి తగిన సిబ్బందిని నియమించాలి,నదులు రిజర్వాయర్లు చెరువులు కుంటలు శిఖం భూముల్లో సేద్యం చేసుకునే హక్కులు స్థానిక మత్స్య సొసైటీలకే ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలి , ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు కుంటల్లో గుర్రపుడెక్కలకు కంపచెట్లను తొలగించి, పూడికలు తీయించాలి,మత్తళ్లు అలుగులు మరమ్మత్తులు చేయాలి ఆ పనిలో స్థానిక మత్స్యకారులకే ఉపాధి కల్పించాలి,ప్రకృతి వైపరీత్యాలతో జలవనరుల్లో చేపలు చనిపోతే ఇన్సూరెన్స్ అమలుచేసి నష్టపరిహారం ఇచ్చి మత్స్యకారులను ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నీరటి మల్లేష్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఛానమోని శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు యాటకారి సిద్దేశ్వర్,బొద్రమోని నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శి తడబోయన కృష్ణ మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు బొబ్బిలి మనోజ్ కుమార్, పోలేమోని నగేష్, సావుళ్ళ లలిత, శంషాబాద్ మండల ఉపాధ్యాక్షులు కుంద్రమోని శ్రీశైలం,భైరమోని రాజేందర్, యాటకారి రాఘువేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హటావో దేశ్ కు బచావో

**- నాలుగు లేబర్. కోడ్.లతో కార్మికుల బ్రతుకులు బుగ్గిపాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.**
**- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఉద్యమించాలి.**
**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక.

నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలు దేశ కార్మిక వర్గంతో పాటు ప్రజలకు కూడ తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని మోడీ హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో పోరాడకపోతే దేశ కార్మిక వర్గానికి ప్రజలకు మనుగడ ఉండదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ మండల పరిధిలోని. హైదర్ గూడ ఏరియాలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులను తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని ఏఐటియు సిఐటియు



సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. దేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ రంగంలో పేరుకుపోయిన సమస్యల పైన రాబోయే కాలంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్, అత్తాపూర్ సర్కిల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్, చంద్రయ్య, వినయ్, శంకరయ్య, హరి, కృష్ణ, సురేష్, అశోక్, మరియు పారశుద్ధ్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా వాలీబాల్ టీంకి ఎంపిక అయిన దమ్మపేట గీతాంజలి స్కూల్ విద్యార్థులు

**- పి.ఈ.టి నాగబాబు, విద్యార్థులు కే. వీరశంకర్, కే.జస్వంత్ లను అభినందించిన ప్రిన్సిపాల్ వెంకటరత్నం**

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఫిబ్రవరి 06)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహించిన సీఎం కప్పు టోర్నమెంట్లో వాలీబాల్ విభాగంలో నియోజకవర్గ స్థాయిలో కూడా ప్రధమం గా నిలిచిన జట్టులో దమ్మపేట గీతాంజలి స్కూల్ విద్యార్థులు కే. వీరశంకర్ మరియు కే.జస్వంత్ జిల్లా స్థాయి టీంకి ఎంపిక అయ్యారు. వీరిని ట్రైన్ చేసిన గీతాంజలి స్కూల్ పి.ఈ.టి నాగబాబు ని శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం అభినందించారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆట పాటలు కూడా శిక్షణ అవసరమని అందుకే మా పాఠశాలలో ఈ రెండింటి పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం అని వివరించారు. రాబోయే కాలంలో కూడా పీఈటి పర్యవేక్షణలో విద్యార్థులకు శిక్షణ ఇప్పించి వారిని మంచి క్రీడాకారులుగా తీర్చి దిద్దటం లో గీతాంజలి స్కూల్ ముందుంటుందని తెలిపారు విద్యార్థి ఆల్ రౌండ్ డెవలప్మెంట్ మా పాఠశాల ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు

పటాన్చెరు నియోజకవర్గ ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను



బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

## 37వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్న కచ్చు రవళి హరీష్



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక),ఫిబ్రవరి6

37వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇస్తూ 37వ వార్డు అభ్యర్థి కచ్చు రవళి హరీష్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ,గెలిచిన వెంటనే వార్డులో ఉన్న ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో వేగంగా పరిష్కరిస్తామని వారు భరోసా ఇస్తున్నారు. వార్డులో త్రాగునీరు,డ్రైనేజీ, రహదారులు,వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని పేర్కొన్నారు.కచ్చు రవళి హరీష్,ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని తప్పకుండా నెరవేరుస్తామని స్పష్టం చేశారు.ప్రజల భాగస్వామ్యంతో 37వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా 37వ వార్డు అభ్యర్థి కచ్చు రవళి హరీష్ మాట్లాడుతూ,వార్డు అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ పనిచేస్తానని,ప్రజల సంక్షేమమే నా ధ్యేయం అందుకే మునిసిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ఏసీ గుర్తుకే ఓటు వేసి, నన్ను గెలిపించాలని వార్డు ప్రజలను వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను అని తెలిపారు. అభివృద్ధి, సేవ, నిబద్ధతే నినాదంగా ముందుకు సాగుతున్న కచ్చు రవళి హరీష్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధిస్తామని 37వ వార్డ్ అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.

## దేవుడి పై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి : హరీష్ రావు

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

సీఎం రేవంత్ రెడ్డి పాలన చేతకాక రాష్ట్రంలోని సంక్షేమ పథకాలన్నింటినీ బంద్ చేశాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్ రావు తీవ్రంగా ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని జిన్నారం, ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో ఆయన శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన హరీష్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జిన్నారాన్ని గ్రామపంచాయతీగానే కొనసాగించామని, ప్రజలపై భారం పడకూడదనే మున్సిపాలిటీ చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిన్నారాన్ని మున్సిపాలిటీ చేసి పన్నుల భారం మోపిందని అన్నారు. కేసీఆర్ రూ.200 పెన్షన్‌ను రూ.2000కి పెంచి అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే అమలు చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి రూ.4000 పెన్షన్ ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వలేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 పెన్షన్ ఇస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.

### మహిళలు, రైతుల పై మోసం

మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి మహిళలను మోసం చేశారని ఆరోపించారు. రెండేళ్లలో ఒక్కో మహిళకు రూ.60 వేల బాకీ పడిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో బతుకమ్మ చీరలు ఇచ్చారని, ఇప్పుడు చీరలు, గాజులు కూడా లేవని అన్నారు. రైతుబంధు విషయంలో 5 పంటలకు బదులు 2 పంటలకే ఇచ్చి మిగతావి ఎగ్గొట్టారని విమర్శించారు. నాటేసినవారికే రైతుబంధు ఇస్తానంటూ కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. దేవుడిపై ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. చాలా గ్రామాల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదన్నారు.

### మళ్లీ కరెంట్ కోతలు

కేసీఆర్ కిట్ బంద్ చేశారని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, లక్ష రూపాయల చెక్కులు నెలల తరబడి ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



కేసీఆర్ రాకముందు పవర్ హాలిడేస్ ఉండేవని, ఆయన పాలనలో 24 గంటల కరెంట్‌తో పరిశ్రమల్లో ఉపాధి లభించిందని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ కరెంట్ కోతలు మొదలయ్యాయని చెప్పారు.

### ముఖ్యమంత్రి మాట్లాడే భాష ఇదేనా?

పెన్షన్, మహిళల హామీలు, తులం బంగారం గురించి ప్రశ్నిస్తే సీఎం అసభ్యంగా మాట్లాడుతున్నాడని హరీష్ రావు విమర్శించారు. బతుకమ్మ చీరలు, రైతుబంధు, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ఆరోపించారు.

### కారు గుర్తుకు ఓటేయాలి

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేస్తేనే సంక్షేమ పథకాలు తిరిగి వస్తాయని చెప్పారు. ఓటుకు డబ్బులు ఇచ్చినా మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60 వేలు, అవ్వతాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## ఒకటో వార్డు అభివృద్ధిలో ముందంజ కూసరి అనిల్‌కు ప్రజల మద్దతు వెల్లువ.

జగిత్యాల పట్టణం,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 6



జగిత్యాల పట్టణంలోని ఒకటో వార్డులో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న కాంగ్రెస్ నాయకుడు కూసరి అనిల్ మరోసారి గెలుపు దిశగా దూసుకుపోతున్నారు. తన పదవీకాలంలో అనేక సీసీ రోడ్ల నిర్మాణం, అర్హులైన పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల మంజూరు,సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం అందించడంలో కూసరి అనిల్ కీలక పాత్ర పోషించారని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. ఈసారి కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకటో వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగిన కూసరి అనిల్ ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ గెలుపు దిశగా పయనిస్తున్నారని,అభివృద్ధి కొనసాగాలంటే ఆయన్నే మళ్లీ గెలిపించాలని వార్డ్ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేసిన నాయకుడిగా కూసరి అనిల్‌కు ప్రజల నుంచి అపూర్వ మైన స్పందన లభిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

## రామేశ్వరం బండలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరు

**- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికలనేపథ్యంలో ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వరం బండలో కాంగ్రెస్‌పార్టీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు అభ్యర్థి నాగరాజు, 7వ వార్డు అభ్యర్థి రఘు, 8వ వార్డు అభ్యర్థి మల్లేశం, 9వ వార్డు అభ్యర్థి స్వామిలకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీ లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు.



## సి.ఎం జిల్లా పర్యటనలో భాగంగా పిడిఎస్. యు నాయకుల అరెస్ట్.



తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి.6.బోధన్ మండలం:

మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాకి వస్తున్న సందర్భంగా పిడి ఎస్ యు నాయకులను పోలీస్ లు అదుపు లోకి తీసుకున్నారు. శుక్రవారం తెల్లవారు జామున పిడిఎస్ యు జిల్లాఅధ్యక్షులు గౌతమ్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ముఖ్య నేతలను తెల్లవారు జామున అరెస్టు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేయడానికి వెళుతున్న తమను అరెస్ట్ చేయడం తగద న్నారు. సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడు తున్నారని ,ఫీజు రియంబర్స్మెంట్ లేక విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్ష లాగా మారిందని ,యూనివర్సిటీ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ఉన్నాయని వీటి పైన రేవంత్ రెడ్డి స్పందించాలని వారు డిమాండ్ చేశారు.

## 9న రమాబాయి జయంతి వేడుకలు

-ముథోల్ లో గోడపోస్టర్ల ఆవిష్కరణ



ముథోల్: 06ఫిబ్రవరి(తెలంగాణ ఎక్స్ ప్రెస్)

ఈనెల 9వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 128 జయంతి వేడుకలను మండల కేంద్రంలోని నాగ్ సేన్ నగర్ లో ఘనంగా నిర్వహించినట్లు భీమ్ సేన యూత్ సభ్యులు శనివారం తెలిపారు. దీంతో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థానిక సర్పంచ్ షబానా- ఎజాజ్ ఉద్దీన్,ఉప సర్పంచ్ కోరి లావణ్య -సాయినాథ్ తో గోడ పోస్టర్లను విడదల చేశారు. ఈ సందర్బంగా భీమ్ సేన యూత్ మాట్లడుతూ మహారాష్ట్ర కు చెందిన మరాఠీ గాయకురాలు నిషా దొండ్గే, తో పాటు సాయిల్ భారతి మరాఠీ భీమ్ గీతలు కార్యక్రమం ఉంటాయని తెలిపారు. మండల కేంద్రమైన ముథోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ నాథ్ రాథోడ్,వార్డ్ సభ్యులు విశ్వంబర్, యూత్ సభ్యులు అంకుష్, నగేష్, అమోల్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- మార్పు బిజెపితోనే సాధ్యం
- 41 డివిజన్ బీజేపీ అభ్యర్థి రేణుక శ్రీనివాస్



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 6(తెలంగాణ పత్రిక)

అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బిజెపికి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని ,సమగ్ర అభివృద్ధి , మార్పు బిజెపి తోనే సాధ్యమని 41 డివిజన్ బీజేపీ అభ్యర్థి రేణుక-శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర మంత్రి బండిసంజయ్‌కుమార్ సహాయ సహకారాల తో 41వ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయంగా, డివిజన్ ప్రజల సంక్షేమం , బిజెపి లక్ష్యం గా మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బిజెపికి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, కమలం పువ్వు గుర్తుకు ఓటేసి ,బిజెపి ని గెలిపించాలని కోరారు. మహిళా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దక్షిణ“కాశీ“భూములలో అన్యమత ప్రార్థన మందిరం

భిక్కనూరు ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ప్రసిద్ధిగాంచిన స్వయంభులింగ మహాక్షేత్రం హిందు దేవాలయ భూములలో పుణ్యక్షేత్రం పవిత్రతకు మచ్చ.. భక్తులకు విశ్వాసానికి తూట్లు.. అధికారుల ఉదాసీనతకు పరాకాష్ట“దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రం ఆలయ భూముల్లో అన్యమత ప్రార్థన మందిరం వెలసి ఏళ్ల గడుస్తున్నా అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి,

**అర్జేసి ఆదేశాలు చెత్తబుట్టకేనా?**

ఆలయ భూముల్లో ఉన్న అక్రమ కట్టడాలను అన్నే మత ప్రార్థన మందిరం తక్షణమే తొలగించాలని గతంలో రీజినల్ జాయింట్ కమిషనర్ దేవాదాయశాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, కానీ క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు, దేవాలయ పున:నిర్మాణకమిటీ సభ్యులు ఆదేశాలను గాలికి వదిలేసారు అన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి, ఈ విషయం పైన హిందూ సంఘాలు ఉద్యమానికి ఊపిరిగా ముందుకు రావడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు, భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా నిర్మాణం ఉన్న, ఉన్నతాధికారుల ఉత్తర్వుల కంటే అక్రమణదారుల ఒత్తిల్లె అధికారులకు ఎక్కువ అయ్యాయా? హిందూ మత దేవాలయం పవిత్రమైన అలాగే భూమిని కాపాడటం అధికారులకు భారమైందా? అన్న సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి.

**హుండీ లెక్కింపులే ముఖ్యం..భూముల రక్షణ పట్టదా?**

ఆలయానికి వచ్చే భక్తుల కానుకలు హుండీ ఆదాయంపై ఉన్న శ్రద్ధ... ఆలయ ఆస్తుల రక్షణపై శ్రద్ధ లేకపోవడం చాలా విచారకరం, అధికారులకు కేవలం ఆదాయం, వ్యాపార దృక్కతమే తప్ప ఆలయ భూములను అన్యక్రాంతం కాకుండా చూడాలనే కనీస బాధ్యత కరువైందని భక్తులు మండిపడుతున్నారు, గత కొన్ని ఏళ్లుగా అక్రమనలు కొనసాగుతున్న.. నోటీసులకే పరిమితం కావడం వెనుక మతలబు ఏమిటి? అని ప్రశ్నిస్తున్నారు, దేవాదాయ శాఖ అధికారులు అక్రమణదారులతో కుమ్మక్కయ్యారా? అనే ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

**దేవుని భూమి రక్షణకు ఆ దేవుడే దిగి రావాలా?**

దేవాలయ భూములకు రక్షణ కల్పించే శక్తి లేదా చిత్తశుద్ధి ప్రస్తుత యంత్రాంగానికి లేకపోతే, ఇక ఆ దేవుడే దిగివచ్చి తన భూములను తన కాపాడుకోవాలా అని భక్తులు చేస్తున్నారు, దక్షిణ కాశీగా పేరుగాంచిన పుణ్యక్షేత్రం వంటి ఆలయానికి ఈ పరిస్థితి ఉంటే, సామాన్య ఆలయాల గతి ఏమిటని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు నిద్రమత్తు వదలక పోతే ప్రత్యక్ష చర్యలే?**

పరిస్థితి ఇలాగే కొనసాగితే భక్తులు మౌనంగా ఉండే ప్రసక్తి లేదని హెచ్చరిస్తున్నారు, అధికారులలో చలనం రాకపోతే భక్తుల, హిందూ సంఘాలు స్వయంగా ముందుకు వచ్చి అన్యమత కట్టడాలను తొలగించేందుకు వెనుకాడబోమని స్పష్టం చేస్తున్నారు, ఇది శాంతి భద్రత సమస్యగా మారకముందే జిల్లా కలెక్టర్ గారు జిల్లా ఎస్పీ గారు జిల్లా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. దేవాలయానికి సంబంధించి ఉన్న భూములను తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి దేవాలయానికి రావలసిన ఆదాయ మార్గాలను తెలుసుకొని దేవాలయానికి చెల్లించే విధంగా అధికారులు పాలకవర్గం కృషి చేయాలని భక్తులు ప్రజానీకం కోరుతున్నారు, అక్రమ కట్టడాలను తొలగింపులో భాగంగా ఆర్జెసి ఆ దేశాలను అమలుపరుస్తూ అన్యమత ప్రార్థన మందిరమును తక్షణమే అక్కడ నుండి తరలించాలి, ఇలాంటి దుచ్చరియేలు జరగకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి అదేవిధంగా దేవాలయ భూములకు సరిహద్దులు నిర్ణయించి రక్షణ కంచ ఏర్పాటు చేయాలని భక్తులు స్థానిక ప్రజలు కోరుతున్నారు, జిల్లా యంత్రాంగం ఇకనైనా నిద్రమత్తు వీడి శ్రీ సిద్ధరామేశ్వర స్వామి దేవాలయ ఆస్తులను రక్షించి భక్తుల మనోభావాలు కాపాడాలని ప్రజలు కోరుచున్నారు.

## ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ

- పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 6:(తెలంగాణ పత్రిక):-



ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బీసీల ఓట్లు బీసీలే వేసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న దగ్గర బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ జనరల్ స్థానాలంటే కేవలం అవేవో అగ్రకులాలకు రిజర్వేషన్లు అన్నట్టు ఫీల్ అవుతున్నారని జనరల్ స్థానాలు వారికి అగ్రిమెంటు అన్నట్టు అన్ని పార్టీలు కూడా ఆ విధంగానే ఆలోచిస్తున్నాయని బీసీలంతా ఐక్యమై మన యొక్క ఐక్యమత్యాన్ని చాటి జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ బంటు కవిత ఎస్పీ నాయుడు చిత్రం ఉమ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనాయక్, విజయలక్ష్మి, శ్రీలత పార్వతి, లవన్ కుమార్, వెంకటేష్, సందీప్, ఉష రేణుక, గాయత్రి, మౌనిక, ప్రభంజన్ సందీప్, వసంత, రాజు కుమారి, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో 48వార్డులలో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

- పట్టణ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది
- ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న... ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 6:(తెలంగాణ పత్రిక):-



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల పోరుకు జోరుగా ఎన్నికల ప్రచారలు రసవత్రంగా మారుతున్నాయి. మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల పోరులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ & ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్, 29, 30, 31, 33, 14, 39, 24, 23, వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ గెలిచిన వెంటనే వార్డులో ఉన్న ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి శరవేగంగా పరిష్కరిస్తామని వారు భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటి విస్తృత ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, తెల్ల రేషన్ కార్డులు, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని వారు అన్నారు.

# గీతం స్కాలర్ జి.రాంబాబుకు పీహెచ్.డీ.

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. ‘సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన, సంశ్లేషణ’ పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్-బైండింగ్ సైట్ ను నిరోధించే నూతన మైక్రోట్యూ బ్యూల్-టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణ పై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత, విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బైంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి, జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్తసీస అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోండి

– ఎంపీడీవోకి ఫిర్యాదు చేసిన బండరావిరాల సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్

అబ్దుల్లాపూర్ మెట్ జనవరి 07(తెలంగాణ పత్రిక):

నిబంధనలకు విరుద్ధంగా,రాజకీయ తొత్తుగా మారిన బండరావిరాల పంచాయతీ సెక్రటరీ పి.నవనీత రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి అని సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ఎంపీడీవో శ్రీవాణికి ఫిర్యాదు చేశారు.గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయ జాతర నిర్వహణ విషయంలో నిబంధనలను తుంగలో తొక్కి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో 2025 డిసెంబర్ 10 న కేవలం 7 రోజులలో ఎలక్షన్స్ ఉండగా ఎటువంటి గ్రామ సభ నిర్వహించకుండా, ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా,ఎలాంటి తీర్మానం లేకుండా కొత్త ప్రభాకర్ గౌడ్ అడగగానే గుడిని దేవాదాయ శాఖలో కలపాలని సెక్రటరీ ఏకపక్షంగా లేఖ ఇచ్చారని మండిపడ్డారు.దీనికి సంబంధించిన ఆఫీస్ కాపీని రికార్డుల్లో భద్రపరచకుండా విధి నిర్వహణలో ఆమె ఘోరంగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంత పెద్ద నిర్ణయం తీసుకునే లెటర్ ఆఫీస్ కాపీ ఎందుకు లేదో గ్రామ ప్రజలకు సమాధానం చెప్పాలి అన్నారు.2025 డిసెంబర్ 22,న నూతన పాలకవర్గం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించి బాధ్యతల్లో ఉన్నప్పటికీ, 2026 జనవరి 3 న దేవాదాయ శాఖ నుండి వచ్చిన అభ్యంతరాల నోటీసుపై సెక్రటరీ గ్రామ పంచాయతీ స్టాంపు వేసి,సంతకం చేసి కూడా కనీస సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టారని వాపోయారు.పాలకవర్గం ఉండగా,ఒక ప్రభుత్వ అధికారిణి ఇలా రహస్యంగా వ్యవహరించడం ఆమె రాజకీయ పక్షపాతానికి నిదర్శనమన్నారు.జాతర సన్నాహాల కోసం సర్పంచ్ జనవరి 25న సమావేశం ఏర్పాటు చేయగా,సర్పంచ్ ని అభాసుపాలు చేయాలనే ఉద్దేశంతో ముందు రోజు రాత్రి 10 గంటలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఒక చీకటి లేఖను వాట్సాప్ గ్రూపుల్లో విడుదల చేశారని పేర్కొన్నారు.జనవరి 26న జరిగిన గ్రామసభలో



సెక్రటరీ ప్రజలందరి ముందు తనకు ఎటువంటి నోటీసులు రాలేదని పచ్చి అబద్ధాలు చెప్పి గ్రామస్తులను తప్పుదోవ పట్టించారని,జనవరి 3వ తేదీనే సంతకం చేసిన అధికారిణి 26న తెలియదని చెప్పడం ఆమె మోసపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.దేవాలయ స్థలం వాస్తవానికి 500నుండి 600 గజాలు గజాలు ఉంటే,తప్పుడు లెక్కలతో 1200 గజాలు అని పేర్కొని ఉన్నతాధికారులను సైతం మోసం చేశారని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సర్పంచ్‌గా ఎన్నికవ్వడాన్ని జీర్ణించుకోలేక అగ్రకుల మాజీ సర్పంచ్‌లతో చేతులు కలిపి తన హక్కులను కాలరాయాలని చూడటం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.రాజకీయ కక్ష సాధింపులకు సహకరిస్తున్న సెక్రటరీని వెంటనే సస్పెండ్ చేయాలని,జాతరను గ్రామ ఆనవాయితీ ప్రకారం నిర్వహించేలా చూడాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచి వెంట గ్రామ ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్,గ్రామ వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్,యేదవల్లి సుస్మిత రమేష్,ఏర్పుల హరికృష్ణ,గ్రామ సీనియర్ నాయకులు మొలుగు దానేష్,కవాడి దయాకర్ రెడ్డి,మంకిరి శ్రీనివాస్,కూర కృష్ణ ముదిరాజ్,కందికంటి దానేష్,కొండ రాజేష్ యాదవ్,గుండ్ల సతీష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి రొండి శ్రీనివాస్

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వద్ద ఆశల సమక్షంలో డాక్టర్ కి సమ్మె నోటీస్ అందజేత

– కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి

మాడ్గులపల్లి/నల్గొండ/ఫిబ్రవరి 6:(తెలంగాణ పత్రిక):–

సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12వ తారీఖున కార్మిక వర్గం కర్షకులు ఏకతాటి మీదికొచ్చి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తూ ఉన్నారు . దానిలో భాగంగా ఈరోజు పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశాల సమక్షంలో డాక్టర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ గత పాలకుల నుండి ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కుల కోసం 29 చట్టాలను సాధించుకోవడం జరిగింది అట్టి చట్టాలను రద్దు చేస్తూ ఇవాళ బీజేపీ ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తూ వారి పొట్టగూడుతూ నాలుగు లేబర్ కోర్లను తీసుకురావడం జరుగుతుంది ఈ లేబర్ కోళ్ల వల్ల కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారు పనిచేసిన దగ్గర వేదనములుగే హక్కు కోల్పోతారు పని గంటల విధానం మారుతున్నది కాబట్టి కార్మికులు ఇప్పటికీ పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు అని చెప్పని ఆశలు ఒకవైపు పోరాటాలు కొనసాగిస్తూ ఉంటే వచ్చిన



ప్రభుత్వం వారిని ఎట్లా తీసేయాలి అని ఆలోచనలతోటి చట్టాల పట్ల దుర్మార్గపు ఆలోచన చేస్తూ వీరిని తొలగించే ప్రయత్నంలో ఉన్నటువంటి పరిస్థితి కనిపిస్తూ ఉన్నది కాబట్టి కేంద్ర గవర్నమెంట్ తీసుకు వచ్చిన లేబర్ నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సరిత కార్యదర్శి గణిత సునీత సంధ్యారాణి గోవర్ధన అమీనా కోటమ్మ మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవనే ఊపిరిగా, మీ సమస్యలే నా బాధ్యతగా వస్తున్నా ఆశీర్వదించండి

– 66 వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బండ శ్రీకాంత్

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి6(తెలంగాణ పత్రిక)

66 వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బండ శ్రీకాంత్ మాట్లాడుతూ టవర్ సర్కిల్, తిలక్ రోడ్, జాఫ్రీరోడ్, శాస్త్రి రోడ్, అహ్మద్ పుర, వీక్లీ మార్కెట్, ప్రజలను ఉద్దేశించి, ప్రియమైన నా కుటుంబ సభ్యులైన ప్రజలకు, నేను మీ మధ్యలోనే ఉంటూ సంఘ సేవనే నా లక్ష్యంగా చేసుకొని పని చేస్తున్నాను. రేషన్ కార్డులు లేని పేదలకు సహాయం చేయడం, ఇల్లు లేని వారికి ఇంటి కల నెరవేర్చేందుకు పోరాడడం, మురికి కాలువలు, ప్రజా సమస్యలపై అధికారుల దగ్గర వరకు వెళ్లిమీ గొంతుగా నిలబడత అని,నేను ఎప్పుడూ మీకు దూరంగా లేను, మీ కష్టాల్లో మీతోనే ఉన్నాను, మీ ఆనందాల్లో భాగమయ్యాను,ఇప్పుడు అదే సేవా భావంతో, మీకు ఒక మంచినాయకుడిగా మరింత బలంగా సేవ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను. మీ ఆశీస్సులు,



మద్దతు ఉంటే మీ సేవను ఇంకా నిబద్ధతతో, నిజాయితీతో చేస్తానని మాట ఇస్తున్నాను అన్నారు. మన డివిజన్ అభివృధే లక్ష్యంగా, ప్రజా సేవనే ఊపిరిగా, మీ సమస్యలే నా బాధ్యతగా సేవ చేయుటకు మీ ముందుకు వస్తున్నాను అన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, తెలంగాణ పత్రిక

ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఇంచార్జి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి 4046 మంది, సెకండ్ ఇయర్ నుంచి 4060



మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షలు ఉదయం 09.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వెల్లడించారు. విద్యార్థుల హాల్ టికెట్లు సిద్ధం అవుతున్నాయని వివరించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల న్నారు. గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు వేణు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచేది తెలంగాణ పత్రిక.

– గడ్డి శ్రీనివాస్ తాడ్వాయి మండల విద్యాశాఖాధికారి.



ఏటూరు నాగారం ఐటిడిఏ, ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

సమాజంలో జర్నలిజం అనేది అతి ప్రధానమైనది ప్రభుత్వానికి ,ప్రజలకు మధ్య సారధిగా సమాచార శాఖగా నిలిచి పేద ప్రజల పక్షాన నిలిచి చేదోడు,వాదోడుగా నిలిచింది తెలంగాణ పత్రిక అని తాడ్వాయి మండల విద్యాశాఖాధికారి,బిల్ట్ కమలాపురం జిల్లా ఉన్నత పాఠశాల గ్రేడ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ గడ్డి శ్రీనివాస్ శుక్రవారం రోజున తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ శివలింగంప్రసాద్ ఇస్లావత్ ఉన్నారు.

## జోరు పెంచుతున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంజర్ల రేణుక ప్రచారం...

– 13 డివిజన్ లో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం



కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి6(తెలంగాణ పత్రిక)

అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బి.ఆర్.ఎస్ కి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని, సమగ్ర అభివృద్ధి , మార్పు బి ఆర్ ఎస్ తోనే సాధ్యమని కంజర్ల రేణుక అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 13వ డివిజన్ ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఏపార్టీ కూడా చిత్తశుద్ధితో ఆలోచన చేయలేదని , ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహాయ సహకారాలతో 13వ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయం గా, డివిజన్ ప్రజల సంక్షేమం ,బి ఆర్ ఎస్ లక్ష్యం గా మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బి ఆర్ ఎస్ కి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, కారు గుర్తుకు ఓటేసి ,బి ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి గా భారీ మెజారిటీ తో గెలిపించాలి కోరారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## నల్లగండ్ల డివిజన్‌లో అభివృద్ధే లక్ష్యం పల్లపు సురేందర్



ఐరంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 06,(తెలంగాణ పత్రిక)

ప్రజల అభివృద్ధే లక్ష్యంగా నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లపు సురేందర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి కాలనీలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. కేశవ నగర్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని, సమస్యల పరిష్కారానికి పార్టీ కట్టుబడి ఉందని పల్లపు సురేందర్, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## రైతు సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయం....

– ఏసర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

తెలంగాణ పత్రిక ( ఫిబ్రవరి 6) కొడకండ్ల:



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఏఈవో నవ్య ఆధ్వర్యంలో రైతుల పంట నమోదు కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లోని రైతుల పూర్తి వివరాలు సర్వే నెంబర్లతో సేకరించి పంటను వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేస్తారని అన్నారు. దీని ద్వారా పంట ఉత్పత్తి, మార్కెటింగ్, ఎరువులు, రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ పథకాలు అర్హులైన రైతులకు సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి సహకారంతో ఇక్కడి రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్, వార్డ్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలీ...


**- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 6) కొడకండ్ల:

మాతశిశు సంక్షేమం కోసం ప్రతి ఒక్క మహిళ అంగన్వాడీ కేంద్రంలో లభించే పోషకాలు, పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామశీలోని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మీ కార్యక్రమం (ఏఎల్ఎంసీ) లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0 నుంచి 06 ఏండ్లలోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, ఎముకల దృఢత్వం, పిల్లలలో ఎదుగుదల, తదితరులు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి సహకారం తో అంగన్వాడీ లలో కనీస సౌకర్యాలను మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఆరోగ్య లక్ష్మీ కమిటీ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు అందే అరుణ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరళ, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 6(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు సీనియర్ నాయకులు కలిమ్ యువ నాయకులు మిథున్ రాజ్ కోహీర్ పట్టణం లోని వివిధ వార్డ్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైర్మన్ నాయకులు మాట్లాడుతూ ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారంటీలు ఎక్కడ అని నిలదీయాలన్నారు బి ఆర్ ఎస్ హయాంలో చేసిన పనులకు రంగులు వేసి మేమే చేసాము అని గొప్పలు చెప్పుకుంటు న్నారు ప్రజల ఆశీస్సులతో కోహీర్ గడ్డ పై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజల బతుకులు మెరుగవుతాయి

**- నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



ఆత్మకూరు,ఫిబ్రవరి 06, (తెలంగాణ పత్రిక):

ఇందిరమ్మ రాజ్యంలోనే బాగుపడతాయని ప్రజలు బాగుపడతారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పలు వార్డుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి కృషితో గత రెండేళ్లలో పట్టణానికి ఆసుపత్రి, డిగ్రీ కాలేజ్, సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులు జరిగాయని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పరకాల మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు ఫ్యాన్ అందజేసిన 6వ వార్డు సభ్యుడు కత్తి సురేష్...



వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 6( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కొండపాక గ్రామంలో అంగన్వాడి పిల్లలకు ఆరో వార్డు సభ్యుడు కత్తి సురేష్ ఫ్యాన్ ను అందజేశారు. ఈ అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం సభను ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి హాజరై వారు మాట్లాడు తూ.. అంగన్వాడీ కేంద్రాలు మహిళల ఆరోగ్య భద్రతకు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు పౌష్టికాహారం ఉపయోగపడుతుందని, గుడ్లు, పాలు, బాలామృతం వంటి పౌష్టికాహారాలు వినియోగించుకోవాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారన్నారు. వార్డు సభ్యుడు కత్తి సురేష్ మాట్లాడుతూ.. వేసవి సమీపిస్తున్న వేళ అంగన్వాడి పిల్లలకు ఫ్యాన్ ను అందజేయడం జరిగిందని, నేటి బాలలే రేపటి పౌరులని, దేశ అభివృద్ధిలో భాగంగా పేద విద్యార్థులకు సహాయం చేయడం అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు సర్పంచ్ని,వార్డు సభ్యున్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# స్వేచ్ఛగా ఓటింగ్ లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, తెలంగాణ పత్రిక



స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.సమావేశంలో నోడల్ అధికారి మల్లిఖార్జున రావు, ట్రైనర్ మహేందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**- హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ : 81253 52721**

సంగారెడ్డి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక న్యూస్.

జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు, సందేహాలను నివృత్తి చేయడానికి సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, సమాచారం కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి



తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులు సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని తెలిపారు. హెల్ప్ డెస్క్‌కు అందే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, పరిశీలన అనంతరం ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు.

## కేతకీ ఆలయ చైర్మెన్‌తో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**- మండల వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రవిపాటీల్**

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 6(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ చంద్రశేఖర్‌తో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఝరాసంగం మండల వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రవిపాటీల్ డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆలయంలో కొంతమంది అనధికారిక పూజారులు ఆలయ నిబంధనలు పాటించకుండా భక్తులతో పూజలు చేయించి అందిన కాడికి దండుకుంటున్నారన్న విషయం చైర్మెన్ దృష్టికి భక్తులు తీసుకురాగా ఈ విషయంపై ఆరా తీస్తుంటే ఓ అనధికారిక పూజారి అడ్డగోలుగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. ఆలయ ఈవో సమక్షంలో అడ్డగోలుగా మాట్లాడితే కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా హాస్యాస్పదమని అన్నారు ఇకపైన ప్రతి పూజ రసీదు రూపంలోనే జరగాలని రవిపాటిల్ పేర్కొన్నారు సంబందిత ఎండోమెంట్ అధికారులు విచారణ చేసి తప్పు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావృత్తమైతే వీరశైవ లింగాయత్ సమాజ్ సహించదని హెచ్చరించారు ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి ఆంద్ర సంతోష్ కేతకి పాలక మండలి సభ్యులు మల్లికార్జున్ పాటిల్ శివ కుమార్ రాజు బస్వారాజ్ రుద్రప్ప బస్వరాజ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ ప్రజా సమస్యల పై డీసీకి బీజేపీ వినతి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6:



జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సబీర్ అలీకి, టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసీద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, నిజాంపేట్ సర్కిల్‌లోని అనేక కాలనీలలో దోమల సమస్య తీవ్రంగా ఉందని, దోమ కాట్ల వల్ల ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ కేవలం పేరుకే జరుగుతోందని, ప్రతి రెండు రోజులకు ఒకసారి సమర్థవంతంగా ఫాగింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. చెత్త సేకరణలో కార్మికులు ప్రతి ఫ్లాట్‌కు రూ.100 చెల్లిస్తేనే చెత్త తీసుకుపోతామని ఒత్తిడి చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారని తెలిపారు. దీనిపై స్పష్టమైన విధానం, ప్రామాణిక రేట్లు నిర్ణయించి అమలు చేయాలని కోరారు. నిజాంపేట సర్కిల్ పరిధిలో సర్వే నంబర్లు 87, 88, 89లలో ఉన్న సుమారు 3.5 ఎకరాల ప్రభుత్వ భూమిలో గతంలో ప్రకటించినట్లుగా మోడల్ రైతు బజార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తర్క చెరువు అభివృద్ధి పనులను హైడ్రా ద్వారా త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, పాపయ్య కుంట పరిరక్షణ కోసం కంచె, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంతలు, తై బజార్‌ల ద్వారా కార్పొరేషన్‌కు లక్షల రూపాయల ఆదాయం వచ్చినప్పటికీ, అనధికారికంగా వీధి వ్యాపారుల నుంచి అధిక వసూళ్లు జరుగుతున్నాయని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నిజాంపేట్ సర్కిల్‌లో అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (యుసిహెచ్ సి) ఏర్పాటు చేయాలని, సర్వే నంబర్ 233లోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే మినీ స్టేడియం, వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీధి వ్యాపారులకు నియంత్రితంగా అనుమతులు ఇవ్వడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, దీనిపై స్పష్టమైన నియమ నిబంధనలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్, రాష్ట్ర మహిళా నాయకురాలు శిల్పారెడ్డి, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, సెక్రెటరీ కౌశిక్ నాయుడు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ సిద్ధు, బీజేవైఎం అధ్యక్షులు ఎన్.ఆర్.కె. ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారు తోనే అమరచింత అభివృద్ధి సాధ్యం ఎంపీ డీకే అరుణ

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6

కేంద్రంలో డబల్ ఇంజన్ సర్కార్ తోనే అమరచింత అభివృద్ధి చెందుతుందని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు అమరచింత మండల కేంద్రంలో మునిసిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బిజెపి జండా కట్ట కార్నర్ వద్ద శాఖ బిజెపి నాయకుల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పదికి పది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అప్పుడే అమరచింత అభివృద్ధిలో ముందు వరసలో ఉంటుందని అందుకు పాలమూరు ఎంపీగా అమరచింత అభివృద్ధిలో అధికంగా నిధులు ఇచ్చి అమరచింత అభివృద్ధికై వేలవేల కృషి చేస్తానని ఆమె పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మంగళ లావణ్య బిజెపి నాయకులు మేరువా రాజు కామ భాస్కరు కూరగాయల అనిల్ వినోద్ కుమార్ అంజి తోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నూతన టైప్ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

**- నిరు పేద గ్రామీణ యువతకు ఉచితంగా 45 రోజులు నేర్పించి ఉపాధి కల్పించబడును.**

**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

స్థానిక నెహ్రూ నగర్ లో సావిత్రి టైప్ ఇనిస్టిట్యూట్ ను నంది అవార్డు మరియు భారత సేవా రత్న అవార్డుల గ్రహీత శ్రీ కందుకూరి శ్రీరామ్ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం జరిగింది . నిరు పేద గ్రామీణ యువత కు ఉచితంగా 45 రోజులు నేర్పించబడును అని టైపు స్కిల్స్ లేక అనేక ఉద్యోగ అవకాశాలు యువత కోల్పోతున్నారు .అంతే కాకుండా ఐటీ మరియు కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు అందుకోలేకున్నారు . ఈ సమస్య ని అధిగమించి ముందు కు వెళ్లాలి అంటే ప్రతి ఒక్కరూ టైప్ స్పీడ్ మరియు స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకోవలె అనే లక్ష్యం తో సావిత్రి టైప్ ఇనిస్టిట్యూట్ ప్రారఃభించునట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ పున్న వెలి శ్రవ్య పేర్కొన్నారు . తెల్ల రేషన్ కార్డ్ గల పేదలకు టైప్ మరియు ఇంగ్లీషు నేర్పించి ఉపాధి కల్పించబడునని అన్నారు . ఈ కార్యక్రమంలో జేమ్స్ స్కూల్ డైరెక్టర్ కిరణ్ , విజన్ డైరెక్టర్ బాలినేని వెంకీ నాయుడు, 7టీవీ




అధినేత మార్కపూడి పురుషోత్తం , వీ గ్లోబల్ అధినేత శేఖర్ , కెరీర్ అప్ డైరెక్టర్ వినయ్ వర్ధన్ రెడీ , టెక్నాలజీ డైరెక్టర్ గట్టుపల్లి అఖిల్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# మొబైల్ రికవరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు జాతీయ కీర్తి

**- సాంకేతికతతో గుర్తింపు సేవతో పరిష్కారం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ రికవరీలో దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించి విశిష్ట ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ 78 శాతం మొబైల్ రికవరీ రేటు సాధించి, దక్షిణాది రాష్ట్రాలలో ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా పోలీస్ యంత్రాంగం గర్వకారణమైన విజయం సాధించారు.

**జిల్లా పోలీసుల పనితీరును ప్రశంసించిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్**

జిల్లాలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లపై వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, సిఈఐఆర్ అప్లికేషన్‌ను సమర్థంగా ఉపయోగించడం ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,286 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేస్తూ 78 శాతం రికవరీ రేటు సాధించడం విశేషం. ఈ అద్భుతమైన పనితీరుతో దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది.

**జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే కామెంట్స్**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ రికవరీలో ఆల్



ఇండియా స్థాయిలో గుర్తింపు రావడం, దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానం సాధించడం తెలంగాణ పోలీసుల పనితీరు, నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే బాధ్యతాయుతంగా, తక్షణ స్పందనతో వ్యవహరించడం, సిఈఐఆర్ వంటి ఆధునిక డిజిటల్ వ్యవస్థలను పూర్తి స్థాయిలో వినియోగించడం, సాంకేతిక నైపుణ్యంతో ట్రాకింగ్ నిర్వహించడం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా తక్షణమే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిఈఐఆర్ పోర్టల్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# మృతుడి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలి

**- జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ,ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణంలో సగం మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. మృతదేహం వివరాలు చెబితే నగదు ఇస్తామని కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చి గ్రౌండ్ సమీపంలో నాలుగు రోజుల క్రితం సగంగా తెగిపోయిన మృతదేహం లభ్యమవడం కలకలం సృష్టించింది. అనంతరం బుధవారం రాత్రి మృతదేహానికి సంబంధించిన తల, చేతులు సహా మరికొన్ని భాగాలు ముక్కలుగా లభించాయి. దీంతో ఈ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడిని ఇతర ప్రాంతంలో హత్య చేసి, ఆధారాలు దాచే ఉద్దేశంతో శరీరాన్ని ముక్కలుగా చేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతదేహం ఎవరిదన్న దానిపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మృతదేహానికి సంబంధించిన వివరాలు అందించిన వారికి రూ.10 వేల బహుమతి ఇస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర ఓ ప్రకటనలో తెలిపారు.



## మాయమాటలు, మోసపు మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మాజీ ఎంపీ నామ





**- రాష్ట్రం లో తాగు, సాగునీటి కష్టాలు, విద్యుత్ కోతలు లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్**

**- కేసీఆర్ పాలనలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి జరిగింది**

**- ఆనాడు ఎన్టీఆర్ కాంగ్రెస్ కి వ్యతిరేకంగా తెలుగుదేశం స్థాపించారు**

**- సీపీఎం, సీపీఐ నాయకులతో కలసి వైరా మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో మాజీ ఎంపీ నామ**

**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

వైరా: మాయమాటలు, మోసపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఖమ్మం మాజీ ఎంపీ, మాజీ బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత నామ నాగేశ్వరరావు విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి లతో కలిసి వైరా 5వ వార్డు బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, 6వ వార్డు సీపీఎం అభ్యర్థి మాదినేని రజిని, 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మాదినేని సునీత గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2500, పెన్షన్లు రూ. 4000, దివ్యాంగులకు రూ.6000 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆడబిడ్డల పెళ్లికి 'కళ్యాణ లక్ష్మీ', 'షాదీ ముబారక్' పథకాల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించామని, దానికి తులం బంగారం కలిపి ఇస్తామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. రైతులు, యువత, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తాగునీరు, సాగునీరు, విద్యుత్ కోతలు లాంటి సమస్యలు లేకుండా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని గుర్తుచేశారు.ఆ విషయాన్ని టీడీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో అనేక చోట్ల టీడీపీ శ్రేణులు తమతో కలిసి రావడం ఆనందంగా ఉందన్నారు. కేసీఆర్ పాలనలోనే వైరా మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

# గంజాయి కేసులో ముగ్గురి అరెస్ట్.

**- ఎస్ఐ చింతా రాజు**

**తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 6) కొడకండ్ల:**



గంజాయి కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చింతా రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 05/02/2025 గురువారం మధ్యాహ్నం సుమారు 13:00 గంటల సమయంలో పాలకుర్తి ఇన్స్పెక్టర్ జానకిరాం రెడ్డి ఉత్తర్వుల మేరకు ఆయన సిబ్బంది కానిస్టేబుల్స్ రాకేష్ , జి. శ్రీకాంత్, కే వెంకటేష్ లు తో కలిసి కొడకండ్ల గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మోడల్ స్కూల్ పక్కన గల సివిల్ సప్లై గోదాం వద్ద ముగ్గురు వ్యక్తులు బుర్క నవీన్ , చెన్న సాయి గణేష్ ,దేశబోయిన సతీష్ లు అనుమానాస్పదంగా కనిపించడం తో వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉన్నదని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా అందులో చెన్న సాయి గణేష్ అను వ్యక్తి టాటూ ఆర్టిస్టుగా పనిచేస్తూ తన తోటి స్నేహితుల ద్వారా గంజాయి తాగడం అలవాటు చేసుకున్నానని తెలుపుతూ వారం రోజుల క్రితం హైదరాబాద్ కి వెళ్లి దూల్ పేటలో ఒక గుర్తు తెలియని వ్యక్తి దగ్గర దగ్గర ఒక చిన్న ప్యాకెట్ గంజాయిని 2000 రూపాయలకు తీసుకుని తన స్నేహితులు అయిన బుర్క నవీన్, దేశబోయిన సతీష్ లతో తాగడానికి 05.02.2026 రోజున కొడకండ్ల మోడల్ స్కూల్ పక్కన గల సివిల్ సప్లై గోదాం వద్ద కూర్చొని గంజాయి తాగడానికి వచ్చినామని తెలుపగా కొడకండ్ల పోలీసు వారు అట్టి నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి నిందితుల ను రిమాండ్ కి పంపినట్లు ఎస్ ఐ చింతా రాజు తెలిపారు.

## జిల్లా సరిహద్దు తనిఖీలో లక్ష రూపాయలు సీజ్



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06, తెలంగాణ పత్రిక**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు అగ్రహారం చెక్ పోస్ట్ వద్ద తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుండి సిరిసిల్లకు వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రుజువు లేకుండా లక్ష రూపాయలను బృందం సీజ్ చేసి దర్యాప్తుకు పంపించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలడంతో ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంలో మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

## 25వ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సబ్బులు పేస్టులు కొబ్బరి నూనె చేతి గ్లౌజులు , వృద్ధులకు నేత చీరలు పంపిణీ




**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్న ( కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ) జన్మదిన సందర్భంగా 25వ డివిజన్ బస్తి దవాఖాన ప్రాంగణం లో స్థానిక 25వ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సబ్బులు పేస్టులు కొబ్బరి నూనె చేతి గ్లౌజులు మరియు వృద్ధులకు నేత చీరలు సుమారు వందమందికి పంపిణీ చేశారు . ఇలాంటి జన్మదినా వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జీడిమెట్ల వెంకన్న , భూమా సతీష్ , యాటమహేష్ , దేవరకొండ రమేష్ , నెల్లుట్ల ఏడుకొండలు , మృదులాకర్ శీను , పంది అనిత , చింతల రేణుక , రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## అంగన్వాడీలో అన్న ప్రసన్న

**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 6 ఫిబ్రవరి 2026**



శ్రీరంగాపూర్ పట్టణ పరిధిలో అంగన్వాడి 3లో శ్రీమతి రోహిణి భర్త శ్రీ నారాయణ కుమారులు జస్విత్, జతుల్‌లా, అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది. ఈ ముఖ్య అతిథి గా ఐసిడిఎస్ సూపర్వైజర్ వినోద హాజరయ్యారు. గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, రాధా, విజయలక్ష్మి, జ్యోతి, అస్మా, మనిషా,గాయత్రి, ఉష,గోవిందా, సువర్ణ, గాయత్రి, గీతాంజలి, ఆశ వర్కర్ భాగ్య, అంగన్వాడి టీచర్ మంజులారాణి,తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి

- జిల్లా కలెక్టర్ కే.హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):

కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఆదేశించారు. శుక్రవారం వర్గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార పదార్థాలు అన్నం,గుడ్డు, శామగడ్డ కూర, పాలకూర పప్పు, రసం, నెయ్యి లను పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం అందరికీ ఆహారం సరిపోయే విధంగ రుచికరంగా వండాలని, పిల్లలకు మరల అన్నం కూరలు వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. ఆహారం బాగా నమిలి తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఒక్క మెతుకు కూడా పడేయకూడదని, ఆహారం సరిపోయేంత తింటేనే శారీరకంగా దృఢంగా ఉంటారని రోజు చదువుతో పాటు ఆటలు సైతం ఆడాలని విద్యార్థులకు తెలిపారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ .. ఎప్పటికప్పుడు సరుకులు ఇవ్వగానే రాయాలని ఒకే సారి రాస్తాను అని నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. పిల్లలకు భోజనం, వసతి, చదువు విషయం లో రాజీ పడవద్దని మంచి క్రమశిక్షణ తో విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి, ఫిబ్రవరి 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి 02-02-2026 న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ విభాగం వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారు.2026-28 సంవత్సరాలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం సమాచార & పౌర సంబంధాల శాఖ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు 28-02-2026 న ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలియజేసింది. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు పంపే జర్నలిస్టుల పేర్ల జాబితాను సమాచార మరియు ప్రజా సంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సంబంధిత జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారులు కు పేర్ల జాబితాను పంపవచ్చు. మీడియా యాజమాన్యాలు సూచించిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ http://or.telangana.gov.inను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. రాష్ట్ర స్థాయి ,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 09-02-2026 నుండి ప్రారంభమవుతుంది అని డిపిఆర్ఓ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఖాజాపూర్ గ్రామంలో గ్రామ సభ

మెదక్ జిల్లా.చిన్న శంకరంపేట ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక)




చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్‌లొ శుక్రవారం రోజు సర్పంచ్. బాలస్వామి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు మంచినీటి సమస్య వీధి దీపాలు మురికి కాల్వల శుభ్రపరచడం గ్రామ సభలో తీర్మానం చేశారు వివిధ సమస్యలపై చర్చ జరిగాయి సర్పంచ్ బాలస్వామి మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలున్నా గ్రామపంచాయతీ కార్యాలయం వచ్చి సమస్యలు చెప్పవచ్చని తెలిపారు గ్రామ ప్రజలు సహకరిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు పాలకవర్గానికి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ పత్రిక క్యాలెండర్. సర్పంచ్ ఉప సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక విలేఖరి ప్రభాకర్. ఉప సర్పంచ్ పెద్ద అక్బర్ పాలకవర్గ సభ్యులు. ఆశ వర్కర్లు విద్యుత్ లైన్ మెన్. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆది బసవేశ్వర స్వామి ఆలయానికి 2వేలు విరాళం

- 6వ వార్డ్ మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి, సురేష్ ల్యాబ్

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 6 ఫిబ్రవరి 2026



మండల కేంద్రంలోని శ్రీ ఆది బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 6వ వార్డు మెంబర్ కుమ్మరి రాజ్యలక్ష్మి, సురేష్ ల్యాబ్ రూ 2వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గుడి చైర్మన్ ఆంజనేయులు. మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆది బసవేశ్వర శివ స్వాములు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో యూరియా దొరక్క రైతుల ఇక్కట్లు

- సహకార సంఘానికి తాళం వేసిన రైతులు

చిలుకూరు ఫిబ్రవరి 06: ( తెలంగాణ పత్రిక )



యూరియా యాప్‌తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక చేస్తున్నారు. యూరియా సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ ఆగ్రహించిన రైతులు శుక్రవారం చిలుకూరులో సిబ్బందిని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(ప్యాక్స్) కార్యాలయంలోకి వెళ్లనీయకుండా తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. గోదాంకు కూడా తాళం వేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, రైతులకు అత్యవసరమైన యూరియా సరఫరాలో నూతనంగా ప్రవేశపెట్టిన యాప్ తో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, స్టాక్ వివరాలు కూడా సరిగా ఉండటం లేదని ఆరోపించారు, సొంత ప్రాంతంలోని సహకార సంఘంలో కాకుండా ఎక్కడో దూర ప్రాంతాల్లో ఉన్న ప్యాక్స్ లో యూరియా తీసుకోవాలంటున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం ఆందోళనకరంగా మారుతుందని అంటున్నారు. ఈ విషయ పై సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ,ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లావ్యాప్తంగా రైతులు యాప్ లో యూరియా బుక్ చేసుకుంటే ఏ ప్రాంతంలోనైనా వారికి యూరియా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వ్యవసాయ అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం





- పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జాకు పాల్పడే అహంకారులు మాటలు నమ్మకండి
- మరో 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):

పెబ్బేరు మున్సిపాలిటీలో జరగబోయే ఎన్నికలలో 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని 1వ వార్డు నుంచి 6వ వార్డుల వరకు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పెబ్బేరు వార్డు కౌన్సిలర్ల అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. అదే విదంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటుని ఆయన అన్నారు. పెబ్బేరు పట్టణంలో పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాలలోనే పెబ్బేరు మునిసిపాలిటీ లో 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు పెబ్బేరు పట్టణంలో మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ అధికార పార్టీలో డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డి, మెగా రెడ్డి, శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు బలమైన నాయకులు ఉన్నారు . ఆ నాయకులకు తోడు వనపర్తి నియోజకవర్గానికి వారి సహకారంతోనే పెబ్బేర్లో అభివృద్ధి చేసుకోగలిగాం, హైవేకు అనుకోనున్న పెబ్బేరు పట్టణానికి 30 పడకల ఆసుపత్రి అవసరమని పెబ్బేరు పట్టణ నాయకులు కోరగా మెగా రెడ్డి శాంక్షన్ తీసుకువచ్చి పనులు చేపడుతున్నడం సంతోషకరంగా ఉందని అన్నారు, అభివృద్ధిలో ముందు ఉండాలంటే మన ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థులనే మనం గెలిపించుకోవాలని సందేశానిచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో టెండర్ ఓట్లు పడకుండా పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):



పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి టెండర్ ఓట్లు పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటరు గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానం వచ్చినట్లయితే మరో గుర్తింపు కార్డుతో ధృవీకరించుకోవాలని సూచించారు. బ్యాలెట్ పేపర్‌ను ఎవరు బయటకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటు వేసిన అనంతరం ఓటరు వేలికి సిరా చుక్కను స్పష్టంగా విధించాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని, పొరపాట్లకు తావివ్వకూడదని తెలిపారు. బ్యాలెట్ పేపర్లను పక్కాగా తనిఖీ చేయాలి రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచనలు పెబ్బేరు, మున్సిపల్ కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న బ్యాలెట్ పేపర్ల తనిఖీని కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లలోని వివరాలు ఫారం7లో ఉన్నట్లే ఉన్నాయో లేదో పక్కాగా తనిఖీ చేయాలని సూచించారు. ఒకే అభ్యర్థి పేరు వేర్వేరు వార్డుల్లో పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులందరికీ కౌంటింగ్ నోటీసులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘం అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

భిక్కనూరు ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో నూతనంగా ఏన్నుకోబడిన గంగపుత్ర సంఘం అధ్యక్షుడు “సదర్ పెద్దమనిషి“ బుడ్డ సత్తయ్య ముదిరాజ్ గారికి పెద్దమల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు, ఈ క్రమంలో సత్తయ్య మాట్లాడుతు బిసిలలో రాష్ట్రంలో అధిక సంఖ్యలో ముదిరాజు కులస్తులం ఉండి అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులం పక్షాన ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని కోరుతు అనేక పనులు చేసుకొని జీవనం గడుపుతున్న మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు, ఈ క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఇటిక్యాల సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్ చారి, నట్ట లింగం, కంటి నర్సింలు, పుట్ట బాలు, పిల్లి సంతోష్, బగ్గారి పరశురాములు, తిప్పని ఇస్తారి, వెంకట స్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, మంగలి బాబు, చిన్నోల్ల నర్సింలు, పాపోల్ల నరేష్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో ఆత్మీయతలు చేసుకుంటూ కుటుంబాలను బజారు పాలు చేస్తున్నారు

కామారెడ్డి ,ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)


ఇటీవల కాలంలో కామారెడ్డి జిల్లాలో పలు ఆత్మహత్య సంఘటనలు వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నాయి తమ కొడుకు కూతురు తమ పేరు తమ ఊరు పేరు నిలబెడతారని ఆశతో కని పెంచి పెద్ద చేసి తల్లిదండ్రుల బాధకు అంటూ అదుపు లేకుండా పోతుంది చిన్న వయసులో తమ కొడుకు కూతుళ్లను కోల్పోతున్న కుటుంబాల వారు తీవ్ర మనోవేదన గురవుతూ తమ వారసులు కొడుకు, కూతుళ్లు కళ్ళముందే చనిపోతుంటే మేము ఇంకా బతకడం దేనికి అని మదన పడుతున్నారు. నేటి యువకులు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటూ తమ కుటుంబ పెద్దలను తల్లిదండ్రులను కన్నీళ్ళ పాలు చేయడం ఎంతవరకు సబలి పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని తద్వారా కొంత మేరకు ప్రాణాష్టం జరగకుండా ప్రయత్నించవచ్చని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఆవేశంతో మరికొందరు తమ విలువైన ప్రాణాలను బలితీసుకుంటున్నారు. తాడ్వాయి మండలంలో గత నెల రోజులుగా వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలు స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయి. పచ్చని కుటుంబాల్లో ఈ బలవన్మరణాలు పెను చీకటిని నింపుతున్నాయి.

చిన్న గొడవపెద్ద మూల్యం

మండలంలో వెలుగు చూస్తున్న ఘటనలను గమనిస్తే, అత్యధికం కుటుంబ కలహాల కారణంగానే జరుగుతున్నట్లు తెలుస్తోంది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, ఆస్తి గొడవలు లేదా చిన్నపాటి మాట పట్టింపులు ప్రాణాలు తీసుకునే స్థాయికి వెళ్తున్నాయి. ఆ క్షణంలో కలిగే విపరీతమైన కోపం, ఆలోచనా రహిత నిర్ణయాలు నిండు నూరేళ్ల జీవితాన్ని మధ్యలోనే తుంచేస్తున్నాయి. మండలంలో గడిచిన గత నెలలో జరిగిన ఘటనలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. జనవరి నుంచి నేటి వరకు మచ్చుకు కొన్ని ఘటనలు చూస్తే బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన శెట్టి నాగరాజు అప్పుల భారంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.ఎ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన షట్కారి యశ్వంత్ తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన చెట్కారి సాయిలు ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఛందాపూర్ గ్రామానికి చెందిన జంగం సంజీవులు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చందాపూర్ గ్రామానికి చెందిన చాకలి ప్రసాద్ అప్పుల బాధతో పురుగుల మందు తాగిఆత్మహత్య చేసుకున్నాడు. సోమరం తండా గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తే ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి





– సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జయా చైతన్య రెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. ఒక వైపు జగ్గారెడ్డి అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తుంటే మరో వైపు జగ్గారెడ్డి కూతురు యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ జయా రెడ్డి ఇంటిటి ప్రచారం తో సంగారెడ్డి పట్టణాన్ని చుట్టేస్తున్నారు. ఇంకోవైపు డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. జయా చైతన్య రెడ్డి శుక్రవారం సంగారెడ్డి పట్టణం లో ని 1,2,3 వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటిటికి వెళ్లి అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జయా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మీ గల్లీ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు చాలా అరుదుగా ఉంటారని, అంతటి నాయకుడు మీకు అండగా ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆదరించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పట్టణంలో 17 వ వార్డుతో పాటు సదాశివపేట పట్టణంలోని ఒకటవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రజలు ఆలోచించి ఓటేయాలని సూచించారు.

# బేసిక్ లోని సౌత్ క్యాంపస్ ను సందర్శించిన తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థులు

కామారెడ్డి, ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




హైదరాబాదులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజబిలిటీస్ని తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం సోషల్ వర్క్ విభాగం విద్యార్థులుసం దర్శించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగం గా విద్యార్థులకు సంస్థ కార్యకలాపాలను తెలియజేయడానికి సందర్శించినట్లు అధ్యాపకురాలు డా.రాజేశ్వరి తెలిపారు. ఆ సంస్థ నిర్వాహకులు విద్యార్థులతో మాట్లాడుతూమేధోపరమైన వైకల్యాలున్న వ్యక్తుల కోసం ఈ సంస్థ పని చేస్తుందని, వైద్య సేవలు, ప్రత్యేక విద్య, ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియోథెరపీ, స్పీచ్ అండ్ ఆడియోలజీ మరియు హైడ్రోథెరపీ లాంటి సేవలను సంస్థ అందిస్తున్నట్లు వివరించారు. 18 ఏళ్లు పైబడిన వారికి వృత్తి విద్యా శిక్షణ, ఉద్యోగ అవకాశాల కల్పనపై దృష్టి పెడుతుందని, 0–6 ఏళ్ల లోపు పిల్లల్లో ఎదుగుదల లోపాలను గుర్తించి, తగిన చికిత్సలను ఈ సంస్థ అందిస్తుందని తెలిపారు. ఈ వైకల్య రంగంలో నిపుణులను తయారు చేయడం కోసం ప్రత్యేక కోర్సులను సైతం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తిగా భారతదేశ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సోషల్ వర్క్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సంస్థ కార్యకలాపాల్లో పాలుపంచుకోవచ్చని, సోషల్ వర్క్ విద్యార్థుల ప్రాముఖ్యత ఈ రంగంలో అత్యవసరమని వివరించారు. సంస్థ ప్రాధాన్యత తీరు, సంస్థ నెలకొల్పిన వివరాలను డాక్టర్ గోపి, డాక్టర్ శ్రీనివాసులు, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్వర్క్ విభాగం అధ్యాపకులు డా. యాలాద్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ 25లో గడప గడపకు బీఎస్పీ ప్రచారం

– ఏనుగు గుర్తును గెలిపించాలని ప్రజలకు పిలుపు

కొత్తగూడెం ఫిబ్రవరి 0 6( తెలంగాణ పత్రిక ఆర్సీ )



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ 25లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి కురిమెల్ల శంకరయ్య ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ ప్రజలను కోరారు. సన్యాసి బస్తి, బర్లీ ఫీట్, ఏరియా పరిధిలో గడప గడపకు తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేసిన ఆయన, ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వార్డులోని సమస్యలను తెలుసు కున్నారు. తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బహుజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీ బీఎస్పీ మాత్రమేనని, పేదలు కార్మికులు బీసీఎస్సీఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం తన పోరాటం కొనసాగుతుందని కురిమెల్ల శంకరయ్య తెలిపారు. ఈ ప్రాంత పరిస్థితులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తడికెల శివకుమార్, ప్రధాన కార్యదర్శి పూలే, రాంబాబు, అరుణ్ తేజో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# ఎంఎంఎఫ్ మేము సైతం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ మంచినీరు పంపిణీ

చిలుకూరు ఫిబ్రవరి 06: ( తెలంగాణ పత్రిక )



మండలం లోని జెర్రిపోతులగూడెం గ్రామంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా ఎం ఎం ఎఫ్ మేము సైతం ఆధ్వర్యంలో, శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత మంచి నీరు మజ్జిగా పంపిణి కార్యక్రమన్ని ప్రారంభించిన చిలుకూరు ఎస్ ఐ హనుమా నాయక్ ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతరకు వచ్చిన భక్తులకు చల్లటి మజ్జిగ మంచినీరు ఉచితంగా పంపిని చేయటం అనేది చాలా సంతోషకరమైన విషయం అన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మేము సైతం ఆధ్వర్యంలో ఇంకా ఎన్నో చేపట్టాలి అని అన్నారు ఫౌండేషన్ వారికీ మా పోలీస్ వారి సహకారం ఎల్లవేళల ఉంటుంది అని చెప్పారు ఈ కార్యక్రమం లో ఎంఎంఎఫ్ చైర్మన్ షేక్ మధున బేగం మేము సైతం అధ్యక్షులు రాలు విలాసకవి నిర్మల జాతరకు వచ్చిన భక్తులు పోలీస్ సిబ్బంది కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ తోనే సొంతింటి కల సాకారం



ముధోల్:06ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీతోనే సొంతింటి కల సాకారమవుతుందని అష్ట సర్పంచ్ రావుల లావణ్య–శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గ్రామంలో మంజూరైన దుడ్డు శ్యామల, గైని దేవ్ బాయ్, చిన్నన్న ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సర్పంచ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద ప్రజలకు వరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు కు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, కారొబారి భోజన్న, మల్లేష్, భోజన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు



ముధోల్:06ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)

రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా మండలంలోని అష్ట గోదావరి పుష్కర ఘాట్ కు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గోదావరి పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పుష్కర ఘాట్ కు వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం రోడ్లు, పార్కింగ్, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. సుమారు పదివేల మంది భక్తులు పుష్కర ఘాట్ వద్ద కు వస్తారని పేర్కొన్నారు. ప్రధానంగా ఘాట్ వద్ద కు వెళ్లే రహదారులకు మరమ్మత్తులను చేసి రోడ్డుపై నిల్వ నీటిని ఉంచకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు తాగునీరు పరిశు భ్రత విద్యుత్ తదితర ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అష్ట సర్పంచ్ రావుల లావణ్య–శ్రీనివాస్, ఆర్ ఐ నారాయణ, సూపర్డెంట్ అశోక్, మిషన్ భగీరథ ఏఈ హరిచందన, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉపసర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, నాయకులు మూలం లోలం మురళి,సాయిలు తోపాటు తదితరులున్నారు.

# నేడు బిచ్కుంద కు కేటీఆర్ రాక

కామారెడ్డి, ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద పట్టణానికి శనివారం సాయంత్రం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు బహిరంగ సభలో ప్రసంగించడానికి వస్తున్నట్లు చుక్కలు మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే తెలిపారు. ఆయా మండలాల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శివాజీ చౌక్ పాత బస్టాండ్ వద్ద జరిగే సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కోటగిరిలో దేవాంగ సంఘం నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ బర్ల మధుకర్

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6,



కోటగిరి మండల కేంద్రం లోని శ్రీ చాముండేశ్వరి ఆలయంలో దేవాంగ సంఘం నిర్మాణానికి సర్పంచ్ బర్ల మధుకర్ తోపాటు దేవాంగ కుల సంఘ నాయకులు కలసి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా దివాంగ కుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. సంఘం నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు సంఘం సభ్యులు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. దానిని సంఘం సభ్యులు రిటెండర్ వేయడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ పూర్తి కావడంతో సంఘం నిర్మాణ భవన త్వరగా పూర్తి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధు, మల్లికార్జున్, అరుణ్ గౌడ్, డి.ఈ. భట్టాచార్య, ఏఈ నవదీష్ గౌడ్, అదిలాబాద్ ఆర్ అండ్ బి డి.ఈ. ప్రవీణ్ కుమార్, సంఘ అధ్యక్షులు విష్ణు, సభ్యులు గంగారం, దత్తు, నర్సింలు, నాగభూషణం, రమేష్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.



వేములవాడ, ఫిబ్రవరి,06, తెలంగాణ పత్రిక.

ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న వేములవాడ మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరువున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు మరియు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు .పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు,పార్కింగ్ సదుపాయాలు, క్యూలైన్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ ఎడ్ల శివసాయి తదితర అధికారులు పాల్గొన్నారు.

## భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వేములవాడలో శివరాత్రికి చేస్తున్న ఏర్పాట్ల పరిశీలన





వేములవాడ, ఫిబ్రవరి -06, తెలంగాణ పత్రిక.

వేములవాడ మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా వీఐపీ దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం, బారికేడింగ్ ను పరిశీలించి శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఈ రాజేష్ కు సూచనలు చేశారు. క్యూ లైన్లు పరిశీలించి, నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడి నుంచి నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళ్యాణకట్టను పరిశీలించి పలు సూచనలు చేశారు. మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.జాతర వైభవంగా నిర్వహించాలి. మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని పూల అలంకరణతో అందంగా ముస్తాబు చేసి.. జాతరను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజీ పరిశీలించారు. మహా శివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ రాధాభాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కే.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల ప్రాంతాల్లో ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల పోలింగ్ రోజు ఈ నెల 11 వ తేదీ నాడు సెలవులను ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలలో తెలిపారు. ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరుగనున్న జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మరియు గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు పబ్లిక్ హాలిడే ను అమలు చేయడం జరుగుతుందని మరియు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేసేలా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న అన్ని భవనాలు/సంస్థలకు 10వ తేదీన కూడా సెలవును ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, భవనాలకు ఓట్ల లెక్కింపుకు ముందురోజు గురువారం 12న, ఓట్ల లెక్కింపు 13న శుక్రవారం నాడు మొత్తం 2 రోజులు లోకల్ హాలిడే వర్తింపజేయబడుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికలు జరగనున్న 4 మున్సిపాలిటీలలో ఓటు హక్కును కలిగి ఉండి జిల్లాలోని ఇతర



ప్రాంతాలలో గల ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో, సంస్థలలో విధులు నిర్వహిస్తున్నవారు కూడా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి కూడా సెలవు వర్తిస్తుందని తెలిపారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ 1981 ప్రకారం ఎన్నికలు జరగనున్న జిల్లాలోని 4 మున్సిపాలిటీల పరిధిలో గల బ్యాంకులకు కూడా సెలవు వర్తిస్తదని తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పకుండా తమతమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ 10వ తరగతి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం

చిలుకూరు ఫిబ్రవరి 06: ( తెలంగాణ పత్రిక )

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన కవిత జూనియర్ కళాశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రధానోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు మాట్లాడుతూ,ఈ టాలెంట్ టెస్ట్ లో సాధించిన విజేతల పేర్లు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రధమ:భానోతు ఐశ్వర్య (చిలుకూరు జడ్పీహెచ్ఎస్) ద్వితీయ:కట్టెకోల పూజ శ్రీ (కోదాడ గర్ల్స్ హై స్కూల్) తృతీయ:పఠాన్ రెహానా (కోదాడ మైనారిటీ స్కూల్) చతుర్ద:రెడ్డిచర్ల హరిణి (రఘునాధపాలెం జెడ్ పి హెచ్ ఎస్) పంచమ:బట్ట అఖిల (గొంద్రియల జెడ్పిహెచ్ఎస్)ప్రైవేటు పాఠశాల విభాగంలో ప్రధమ:షేక్. మాన జోయాఫ్యాన్ (యస్ ఆర్ ఎం) ద్వితీయ: కీత మీనాక్షి తేజ టాలెంట్ స్కూల్ )తృతీయ:బారెడ్డి లక్ష్మీ ప్రసన్న (గ్లోబస్ హై స్కూల్ చిలుకూరు) చతుర్ధ:బి కార్తీక్ గౌడ్, (సిటీ సెంట్రల్ స్కూల్ )పంచమ:అనంతుల సత్య (శ్రీ వైష్ణవి కాన్సెప్ట్ స్కూల్)విజేతలకు బహుమతులు అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ, విద్యార్థులు సబ్జెక్టుల మీద అవగాహన పెంచుకొని ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో చదువులను కొనసాగిస్తూ పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళినట్లయితే పరీక్షల్లో విజయం సులభం అవుతుందని అన్నారు.విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వారికి విద్యను బోధించిన



అధ్యాపకులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అదేవిధంగా భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, కవిత జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మాదాల శ్రీధర్ బహుమతుల దాతలు ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కందుల మధు, కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు, సిపిఐ నాయకులు సిరాపురపు శ్రీనివాసరావు, చిలుకూరు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అంబాల వెంకటి, ప్రముఖ అడ్వకేట్ బెల్లంకొండ గోవర్ధన్, బిఆర్ఎస్ నాయకులు కొండ వెంకన్న, అమర గాని కాశయ్య, మొలుగూరి నాగరాజు, బాలెబోయిన మహేష్, దేగ వీరన్న, కస్తూరి నవీన్, మాదాసు వెంకటేశ్వర్లు, సిహెచ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా మహేందర్ రెడ్డి

- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్

సిద్దిపేట/ చిన్నకోడూరు, ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):

చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన రెడ్డి మహేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు నియామకపత్రాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నియమించిబడ్డ మహేందర్ రెడ్డి ని గజమాలతో ఘనంగా సన్మానించి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే సంబండావర్గాల అభివృద్ధి చెందుతా యన్నారు. నూతనంగా నియమకమైన మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి గారికి ,కిసాన్ సెల్ నాయకులూ మహిపాల్ రెడ్డి గారికి ,నాయిని నరసింహా రెడ్డి గారికి .కృతజ్ఞతలు తెలిపారు .శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులూ బీసీ సెల్ మండల



అధ్యక్షులు ,వార్డ్ మెంబెర్ బంక చిరంజీవి ,మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ కల్లూరి నర్సింలు ,చిన్నకోడూరు గ్రామా శాఖ అధ్యక్షులు గుడిమళ్ల ,మల్లేశం ,గుండు వెంకట్ ,కుమార స్వామి ,ఒగ్గు కిసాన్ ,కర్ణాకర్ ,యేసు కనకయ్య ,కొట్టాల వెంకట్ రెడ్డి , మట్టమల్లారెడ్డి, రాజు ,గణేష్ ,సురేష్ ,కృష్ణ ,రవి ,రాజనర్సింలు ,మల్లేశం,పంజా కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను కార్యకర్తల్లా ఉపయోగించుకుంటుందని దుయ్యబట్టారు. పోలీసులు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో భాజపా సర్కార్ ఉన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు, కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గె÷ట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు. బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు..

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# వీణవంక మండల ప్రజల భద్రతే మా మొదటి లక్ష్యం

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..

వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 6 ( తెలంగాణ పత్రిక).




వీణవంక మండల ప్రజల భద్రతే తమ మొదటి లక్ష్యమని వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి స్పష్టం చేశారు.రోడ్ భద్రతను దృష్టిలో ఉంచుకొని వీణవంక మండలంలో నెలకొన్న సమస్యలపై స్పందించిన ఆయన, ఈ విషయాన్ని టీజీ ఎండీ సి కరీంనగర్ అధికారులకు ఇప్పటికే తెలియజేశామని తెలిపారు. ఇసుక రీచ్‌ల నుంచి భారీ వాహనాల నిరంతర రాకపోకల కారణంగా రహదారులపై తీవ్రమైన దుమ్ము లేచి పరిసర ప్రాంతాలు పూర్తిగా దుమ్ముతో కప్పబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన ఉన్న పంటలపై దుమ్ము కూర్చడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు.అదేవిధంగా, ఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో లారీలు రోడ్డుపక్కనే నిలిపివేయాల్సి వస్తోంది. దీని వల్ల సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, రైతుల హితం, రహదారి సౌకర్యం దృష్టిలో ఉంచుకొని కింది చర్యలు



తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు వీణవంక పోలీస్ అధికారి తెలిపారు.ఇసుక రీచ్‌ల సమీపంలో లారీలకు తగిన పార్కింగ్ స్థలాలు తక్షణమే ఏర్పాటు చేయాలి.రోడ్డుపై దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోజుకు కనీసం మూడు సార్లు నీటిని చల్లే విధంగా చర్యలు తీసుకోవాలి.ట్రాఫిక్ అంతరాయం లేకుండా రవాణా సక్రమంగా సాగేలా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి.ప్రజల ప్రాణాలు, రైతుల జీవనోపాధి, రహదారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని ఎస్సై ఆవుల తిరుపతి స్పష్టం చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి

- ఇకనైనా మేల్కొనండి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

కామారెడ్డి ,ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



2017-18 సంవత్సరంలో బీడీ కార్మికుల పింఛన్ల కోసం రూ. 430 కోట్లు కేటాయిస్తే అందులో రూ. 45.28 కోట్లు దోచుకున్నారని2019-20 లో రూ. 803 కోట్లు కేటాయిస్తే అందులో నుంచి రూ. 84.30 కోట్లు దోపిడీకి పాల్పడ్డారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ కిట్ల కోసం రూ.44 కోట్లు కేటాయిస్తే.. రూ.40.20 కోట్లు దోచుకున్నారని, 2018-19 లో రూ.75 కోట్లు కేటాయిస్తే రూ.41.51 కోట్లు తిన్నారని ఆరోపించారు. పాఠశాలల్లో ఆడపిల్లలకు ప్రత్యేక బాత్ రూమ్ లు నిర్మించడం కోసం కేటాయించిన నిధుల్లో కూడా రూ.71 కోట్లు తిన్నారన్నారు. వికలాంగులకు చెందిన నిధుల్లో రూ.1.25 కోట్లు మెక్కారని ఆరోపించారు. కళ్యాణలక్ష్మీ పథకంలో రూ.2 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. మైనారిటీలకు కేటాయించిన నిధులలో సైతం దోపిడీ జరిగిందన్నారు. 2014-15 సంవత్సరంలో మైనార్టీలకు రూ.1050 కోట్లు కేటాయించి అందులో రూ.726.15 కోట్లు దోచుకున్నారని, 2015-16 లో రూ.556 కోట్లు, 2017-18లో రూ.370 కోట్లు మొత్తం రూ.2 వేల కోట్లు దోచుకున్నారని వివరించారు. ఈ లెక్కలన్నిటితో కామారెడ్డిలోని ఏ చౌరస్తాలో అయినా చర్చకు సిద్ధమని, ఇవి తప్పని నిరూపిస్తే కామారెడ్డి చౌరస్తాలో ఉరేసుకుంటానని, ఆ పార్టీల నాయకులు ఉరేసుకుంటారా..? అని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. ప్రభుత్వం చేపట్టిన కులగణలో 2 వేల గాడిదలు, 1.38 లక్షల పందులు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో లెక్కలు చెప్పారని, కులగణనలో జనాభా లెక్కలు చెప్పాలని అడిగితే తాము చెప్పమని అన్నారని వివరించారు.

# వేములవాడ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా కేటీఆర్

- మోసపోకండి గోసపడకండి
- కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పండి

వేములవాడ, ఫిబ్రవరి, 06, తెలంగాణ పత్రిక.



మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి ప్రజలు మోసపోయి గోసపడవద్దని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపునిచ్చారు. వేములవాడ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూడ 2023లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు ఓటు వేసి రెండు సంవత్సరాలుగా గోసపడుతున్నారన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని, 6 గ్యారంటీలు అమలు చేయడం లేదన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని, మహిళలకు 2500 ప్రతినెల ఎందుకు ఇవ్వడంలేదని, విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చారా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు అని ప్రజలను మోసగిస్తుందని మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ మగవారికి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి వాళ్లు ఓట్లకు వేలాది రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని బరాబర్ డబ్బులు తీసుకోండని, ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలన్నారు.రాజన్న ఆలయానికి బండి ఒక్క రూపాయి అయినా తెచ్చాడా.వేములవాడ రాజన్న ఆలయానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఒక్క రూపాయి అయినా అభివృద్ధి కోసం కేటాయించార అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా ఆలయ అభివృద్ధికి కేటాయించలేదన్నారు. ఎన్నికలు రాగానే దేవుళ్ళ పేరుతో రాజకీయం చేయడం బండికి అలవాటైపోయిందన్నారు. ఏం చేశారని బిజెపికి ఓటు వేయాలో ప్రచారంలో బీజేపీ నాయకులను నిలదీయాలన్నారు.

# శివ స్వాములకు అన్నదానం భక్తిశ్రద్ధలతో నిర్వహణ

వనపర్తి జిల్లా పెబ్బేరు ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):



పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివభక్తి పరిమళాలతో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. సూర్యవంశం పరుశురాముడు (జర్నలిస్ట్), ఆయన సతీమణి జయమ్మ దంపతులు సుమారు 100 మంది శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తుల మనసులను కదిలించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయంలో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివనామ స్మరణతో, భక్తిశ్రద్ధల మధ్య అన్నదానం నిర్వహించారు. శివ స్వాములు తమ జీవితాన్ని పరమేశ్వర సేవకే అంకితం చేస్తూ, నిష్ఠ, త్యాగం, ఆత్మశుద్ధితో ధర్మ మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు భక్తులు కొనియాడారు. శివ స్వాముల సేవా తత్వం, శివ దీక్షలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఆలయ పెద్దలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వెంకటేష్, నరసింహ, మన్యం, మైసూరు, తరుణ్ తదితర శివ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శివభక్తితో, సేవాభావంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

## గ్రామంలో నీటి సమస్య గల ప్రాంతాలలో నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి

- ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



కామారెడ్డి, ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలో మంచినీటి సరఫరా సమస్య గల ప్రాంతాలలో పర్యటించి మంచినీటి సరఫరా మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సర్పంచ్ గ్రామ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో మురికి కాలువల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని మురికి కాలు లేని ప్రాంతాలలో మురికి కాలువలు నిర్మించుటకు ప్రణాళికల రూపొందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ కార్యదర్శి తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంగారెడ్డికి చేరిన సత్య సాయిబాబా రథయాత్ర



సంగారెడ్డి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

పుట్టపర్తి సాయిబాబా రథయాత్ర శుక్రవారం సంగారెడ్డి పట్టణానికి చేరుకుంది. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ రథయాత్రలో పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ఈ యొక్క రథయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. రథయాత్ర జరిగే సమయంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు మహిళలు అందరూ పాటలు పాడుతూ రథయాత్రలో పాల్గొని పాత బస్టాండ్ వరకు కొనసాగించడం జరిగింది అనేకమంది భక్తులు పాల్గొని రథయాత్రను వేడుకుంటూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని విద్యాపీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు.

## వార్డు అభివృద్ధికై రాపల్లి శ్రీధర్ ను గెలిపించండి..

- పతి కోసం సతీమణి విజ్ఞప్తి!
- మా ఆయనను గెలిపించి మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించండి
- 24వ వార్డులో మాజీ కౌన్సిలర్ రాపల్లి లావణ్య ప్రచారం..



వేములవాడ, ఫిబ్రవరి, 06, తెలంగాణ పత్రిక.

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. శుక్రవారం బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రాపల్లి శ్రీధర్ గెలుపును కాంక్షిస్తూ ఆయన భార్య, మాజీ కౌన్సిలర్ రాపల్లి లావణ్య వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మహిళా ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా లావణ్య ప్రతి ఇంటి గడపను తడుతూ మహిళలకు ఆత్మీయంగా తిలకం దిద్దారు. వార్డు అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ, స్థానికంగా అందుబాటులో ఉండి సేవ చేసే గుణం ఉన్న రాపల్లి శ్రీధర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.గతంలో కౌన్సిలర్‌గా తాము చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూనే, రాబోయే రోజుల్లో వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, మహిళా కార్యకర్తలు బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచారానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## మూడో వార్డు అభివృద్ధికి ప్రణాళికలు టిఆర్ఎస్ అభ్యర్థి బిటి హరిశంకర్ నాయుడు

వనపర్తి జిల్లా పెబ్బేరు ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక):



మున్సిపాలిటీలో మూడో వార్డు ఓటర్లు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) మూడో వార్డు అభ్యర్థి బిటి హరిశంకర్ నాయుడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించారు. వార్డు సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడో వార్డులో భద్రతను మెరుగుపర్చేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు, చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రం స్థాపన చేస్తామని అన్నారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. గ్రంథాలయం సమీపంలో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను పునరుద్ధరించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని, అలాగే పటేల్ గారి బాలయ్య ఇంటి సమీపంలో ఉన్న బోర్ రిపేర్ చేసి మోటార్ ఫిట్టింగ్ ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు, అవకాశం ఉంటే మినీ ప్రాథమిక వైద్యశాల ఏర్పాటు, నూతన రేషన్ షాప్ స్థాపనకు చర్యలు, అవసరమైన ప్రాంతాల్లో కరెంట్ పోల్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పీజేపీ కెనాల్ వెంట ఫెన్సింగ్‌తో పాటు సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బిటి హరిశంకర్ నాయుడు స్పష్టం చేశారు.

## త్రాగునిటి సమస్యలపై ముందస్తు ప్రణాళికలు



ఊర్కొండ ఫిబ్రవరి 06 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో శుక్రవారం రోజు త్రాగునీటి ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బాల్యలోక్యాతాండా, జగబోయినపల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్స్, పంచాయతీ కార్యదర్శులతో రాబోయే వేసవిలో ప్రజలు ఎలాంటి త్రాగునిటి సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు, త్రాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని, రిపేరు చేయాల్సిన బోర్ మోటార్లు ఏమైనా ఉంటే వాటిని రిపేరు చేయించుటకు,పైపు లైన్ లీకేజిలు బాగుచేయించుటకు, హ్యాండ్ పంపులు రేపేరు చేయించుటకు, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయుటకు లీజ్ బోర్లు మాట్లాడుకొని సిద్ధంగా ఉండుటకు సూచనలు చేయడం జరిగింది. అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టి గ్రామాలను పరిశుభ్రతతో ఉంచుటకు చర్యలు తీసుకొనుటకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీడీఓ కృష్ణయ్య తో పాటు మండల్ లెవెల్ టీం సభ్యులు రోహిత్ ఏఈ, లక్ష్మణ్ ఎంపీఓ, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డి లో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం



సంగారెడ్డి ఫిబ్రవరి 06 తెలంగాణ పత్రిక న్యూస్....

సంగారెడ్డి పట్టణ శివారులోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆరో వార్షికోత్స శుక్రవారం అట్టాసంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు హోమం నిర్వహించారు. సదానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి జూపేట నుంచి వచ్చిన మహిళలు అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఊర్ల నుంచి వచ్చినటువంటి మహిళలు కానీ మరియు పెద్దలు అందరు కలిసి ఆశ్రమ పీఠాధిపతి అభివాదాలు చేశారు. ఇలాంటి అప్పుడు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం మంచిదని మహిళలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి నాది

- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి
- బీఆర్ఎస్ పాలనపై ధ్వజం.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



"గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి 'దొర'కు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19,18,31,32,17,14, 16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.మాయ మాటలు నమ్మొద్దు. రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో 'వరి వేస్తే ఉరి' అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని గుర్తు చేశారు.సొంతింటి కల నెరవేరుస్తాం. పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.హోరెత్తిన రోడ్ షో. మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది

- ఇల్లందు పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత నాది-మంత్రి పొంగులేటి గారు....

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 6 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన రోడ్ షో లో లిగౌరవ శాసనసభ్యులు కోరం కనకయ్య డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న గారు, స్థానిక నాయకులు వార్డుల అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఇల్లెందు పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న జన సంద్రాన్నిచూస్తుంటే ప్రతిపక్షానికి డిపాజిట్లు దక్కుతాయా అనే అనుమానం కలిగింది.రెవిన్యూ శాఖ మంత్రిగా ప్రభుత్వ భూములు ఎక్కడైతే నివాసయోగ్యానికి అనుకూలంగా ఉన్నాయో తప్పకుండా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు కట్టించే బాధ్యత నాదేనని, ప్రధాన సమస్య సింగరేణి ప్రాంతంలో ఇల్లు కట్టుకున్న వాటిని చాలా వరకు రెగ్యులరైజ్ చేశాం..ఇంకా కొన్ని పెండింగ్లో ఉన్నాయి. త్వరలో 76 జీవో ప్రకారం సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదేనని హామీ ఇవ్వడం జరిగింది.రాజీవ్ గృహ కల్పలో, మొండి గోడలతో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తిచేసి పేదలకు అందిస్తాం, పట్టణంలో ఆక్రమానికి గురైన 5 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని అక్కడ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతాం, గోవింద సెంటర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర ముస్లిం మైనార్టీలకు షాదీకాన భవనం కోసం ఇప్పటికే నిధులు మంజూరు చేశాం. కూసుపల్లి ఓపెన్ కాస్ట్ ని సింగరేణి ద్వారా దాన్ని కూడా ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామని తెలపడం జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 24 వార్డుల అభ్యర్థులను గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధికి కోసం మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఇల్లెందు పట్టణ ప్రజలను కోరడం జరిగింది.

# బండరావిరాల సెక్రటరీ పై డిపిఓ కి సర్పంచ్ ఫిర్యాదు

- విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారి హామీ

అబ్దుల్లాపూర్ మెట్ జనవరి 07 ( తెలంగాణ పత్రిక ):



బండరావిరాల గ్రామ పంచాయతీ సెక్రటరీ పి.నవనీత రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని,రాజకీయ పక్షపాతంతో పనిచేస్తున్న సదరు అధికారిణిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బండరావిరాల సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వి. సురేష్ మోహన్ ని కలిసి ఫిర్యాదు చేశారు.గ్రామసభ తీర్మానం లేకుండా,ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండానే శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖలో కలపాలని సెక్రటరీ ఏకపక్షంగా లేఖ ఇవ్వడంపై సర్పంచ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.దేవాదాయ శాఖ నుండి వచ్చిన అభ్యంతరాల నోటీసులపై సంతకం చేసి కూడా,గత నెల రోజులుగా ఆ విషయాన్ని నూతన పాలకవర్గానికి తెలియకుండా దాచిపెట్టి సెక్రటరీ మోస పూరితంగా వ్యవహరించారని డిపిఓ దృష్టికి తీసుకెళ్లారు. ఒక దళిత సర్పంచ్‌కు సహకరించకుండా,రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న సదరు అధికారిణిని వెంటనే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సర్పంచ్ ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన డిపిఓ సురేష్ మోహన్,ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశిస్తానని,విచారణలో తప్పు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ తో,ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్,వార్డు సభ్యులు గుండ్ల భవాని-శివ ముదిరాజ్,కన్నె భరత్ యాదవ్,యెడవెల్లి సుష్మిత రాము గుప్తా,ఏర్పుల హరికృష్ణ పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ లో 7 కోట్ల 9 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల
- ఆరు కోట్ల నిధులతో చిల్కానగర్ ప్రధాన రహదారికి బహర్దశ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక




చిల్కానగర్ డివిజన్లోని చిల్కానగర్ ప్రధాన రహదారి, చిలుక నగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు సుమారు 6 కోట్ల రూపాయల నిధులతో 1000 mm డయా పైప్ లైన్ తో నూతన ట్రంక్ లైన్ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు అదేవిధంగా చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ టెంపుల్ మీదుగా నాగదేవత ఆలయం నుండి చిల్కానగర్ పెద్ద మస్జిద్ వరకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అదేవిధంగా చిల్కానగర్ లో నీ మల్లికార్జున్ నగర్ కాలనీలో 54 లక్షల రూపాయల వ్యయంతో వివిధ గల్లీలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలలో 115 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నియోజక వర్గంలోనే అత్యధికంగా చిలికానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్లో సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగినారని అభినందించారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగా మని ఐదు సంవత్సరాలలో చిలుకానగర్ డివిజన్ కి సుమారు 115 కోట్ల రూపాయలు తో అభివృద్ధి చేశామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని అవి కూడా పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులందరూ మరియు వివిధ కాలనీ ల బస్తీల అధ్యక్ష కార్యదర్శులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడా సౌకర్యాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ పత్రిక ఫిబ్రవరారు ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు, నిర్వహణకు పక్కా ప్రణాళిక ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్ హాల్ ను పరిశీలించి, సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను తనిఖీ చేసిన కలెక్టర్ ఖమ్మం జిల్లాను క్రీడారంగం నందు ముందంజలో నిలిపేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్, వివిధ రకాల క్రీడ వసతులను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి స్టేడియంలో 50 లక్షలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన టేబుల్ టెన్నిస్ హాల్ ను సందర్శించి, సమకూర్చిన క్రీడా సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ట్రాక్ లెవెల్ ఫెన్సింగ్, బాండింగ్, లైన్ మార్కింగ్, ఐఎస్ఓ నిబంధనల ప్రకారం పనులు, వర్షపునీరు నిల్వ ఉండకుండా వన్ సైడ్ కార్బోచాంబర్స్, సరిపడా వెలుతురు ఉండే విధంగా హైమాస్ లైట్లు అమర్చాలని, స్టేడియంలో పచ్చదనం పెంచేందుకు విస్తరించి పెరిగే పోగాడ మొక్కలను నాటాలని, స్టేడియం చెక్కు చెదరకుండా నిర్మాణ పనులు ఎక్కడా నాణ్యత లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఆధునిక క్రీడా వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పూర్తైతే జిల్లాలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు. స్టేడియంలో అందుబాటులో ఉన్న టేబుల్ టెన్నిస్ హాల్, రన్నింగ్ ట్రాక్, ఇతర క్రీడా సదుపాయాలను యువత, విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా కీలకమని పేర్కొంటూ, సింథటిక్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించి దీర్ఘకాలం క్రీడాకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఖమ్మం యువత క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అన్ని విధాలా సహకారం అందిస్తామని, భవిష్యత్తులో జిల్లా నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నమని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు. క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిఈ నవీన్, మునిసిపల్ ఉద్యానవన అధికారిణి రాధిక, క్రీడాకారులు, కోచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల అభివృద్ధికి మంజూరైన నిధులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక



సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీ వాసులు సీసీ రోడ్డు మంజూరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసీ నగర్ 58 లక్షలు డీసీ కాలనీ 44 లక్షలు శ్రీ సాయి గణేష్ నగర్ 24 లక్షలు ఈ రోడ్డు మంజూరుతో కాలనీ వాసుల రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని వారు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేశారు అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ BRS పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, ఒడయ్య, రవితో పాటు దప్పు గిరి, కాసుల అనంత్ రాజ్, సతీ రెడ్డి, కోలా నరేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, బిక్షపతి, పద్మిని, బొడిగే రాజు, కడియాల బాబు, శ్రీకాంత్ రెడ్డి, పీ. మోహన్ మూర్తి, కె. రమణ్ కుమార్, బాల్‌రాజ్, మల్లేష్, శేఖర్, ప్రసాద్, రామకృష్ణ రెడ్డి, నరసింహ రెడ్డి, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వారు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దు





- మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు జూలకంటి
- మిర్యాలగూడలో హోరెత్తిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం:
- మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి మిత్రపక్షాలతోనే సాధ్యం

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 6:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల హోరా హోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు పలు వార్డుల్లో మాజీ ఎమ్మెల్యేలు పర్యటిస్తున్నారు. మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి మరియు యువనేత సిద్ధార్థ విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 18, 19, 36, 37, 38, 46 మరియు 47వ వార్డుల్లో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది, వార్డుల్లో పర్యటిస్తున్న నాయకులకు స్థానిక ప్రజలు, మహిళలు, వారికీ పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ గతంలో మేము చేసిన అభివృద్ధి పనులే నేటికీ సాక్ష్యం ప్రజల సమస్యలపై నేరుగా పోరాడే అభ్యర్థులను మిత్రపక్షాలు బరిలోకి దించాయి. వార్డుల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన పేదల సంక్షేమం మిత్రపక్షాల అభ్యర్థులతోనే సాధ్యం అని అన్నారు. మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులు పెద్ది శ్రీనివాస్ గౌడ్, బల్లెం అయోధ్య, యర్రమళ్ళ దినేష్, నక్క సంధ్య, వల్లంపట్ల వినోద్ కుమార్, అలీం, గయజ్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని. ప్రజలందరూ అభివృద్ధి వైపు నిలబడి బీఆర్ఎస్ మరియు మిత్రపక్షాల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారం కేవలం మిత్రపక్షాల అభ్యర్థులతోనే సాధ్యమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే అభ్యర్థులను మేము బరిలోకి దింపాము. మున్సిపాలిటీ లో అవినీతి రహిత పాలన అందించాలంటే మిత్రపక్షాల అభ్యర్థుల విజయం అనివార్యం అని అన్నారు. మీ అమూల్యమైన ఓటును కారు/సుత్తి కొడవలి గుర్తులపై వేసి భారీ విజయాలను అందించాలి అని ఆయన ఓటర్లను కోరారు.

# కల్లూరులో మహిళా డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ.

- సర్పంచ్ చెన్నూరి రామ్ రెడ్డి.



పోతంగల్ తెలంగాణ పత్రిక పిబ్రవరి 6.

పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో మహిళా డ్వాక్రా సంఘాల భవన నిర్మాణానికి సర్పంచ్ చెన్నూరి రామిరెడ్డి భూమి పూజ చేశారు. మహిళా సంఘాలు నెలవారి సమావేశాలను ఏర్పాటు చేసుకోవటానికి డాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఒకే చోట జరుపుకోవడానికి ఈ భవనం ఎంతో దోహదపడనుందన్నారు. భావన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంరెడ్డి, ఉప్ప సర్పంచ్ దశరథ్ వార్డ్ నెంబర్స్ పీరుగొండ, కానిగేని సాయిలు, పంచాయతీ సెక్రటరీ ప్రతాప్ గ్రామ పెద్దలు మరియు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలోని కాపులంతా ఏకం కావాలి

- రాష్ట్ర కాపు సంఘం చీఫ్ అడ్వైజర్స్ గడ్డం రవికుమార్, ఎస్ వైకుంఠ రావుల పిలుపు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

ఉప్పల్ నియోజకవర్గంలో కాపులంతా ఏకం కావాలని రాష్ట్ర కాపు సంఘం చీఫ్ అడ్వైజర్స్ గడ్డం రవికుమార్, ఎస్. వైకుంఠ రావు లు పిలుపునిచ్చారు. రామంతపూర్, సాయి కృష్ణ నగర్ లోని కాపు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లోని కాపులంతా ఏకం కావాలని సమస్యల సాధనకు పాటుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. కాపులకు ఏ సమస్య వచ్చినా తాము వెన్నంటూ ఉండి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని కాపులందరినీ సంఘటితంగా చేసేందుకు అవసరమైన సమావేశాలు ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గంలోని కాపులంతా తమ సత్తా చాటాలని కోరారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాపులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాపు సంఘం నేతలు అడ్వైజర్స్ గడ్డం రవికుమార్, వై వైకుంఠ రావులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కాపు నాయకులు డి.కామేశ్వర రావు, ఎన్. వైకుంటరావు,వి.మిన్నారావు, వి.టి నాయుడు,వి.ప్రతాప్, వి.వాసుదేవ రావు, బి. దేవ, ఎం.వాసు, కె.లక్ష్మీనారాయణ, బి.కాంతారావు, బి.విశ్వనాథం బి.బాలకృష్ణ బి.వెంకట్ రావు బి. శ్రీనివాసరావు బి.తిరుపతిరావు వి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ద్విదిన సుందరకాండ పారాయణం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 6 తెలంగాణ పత్రిక

చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి గ్రామము లో శ్రీరామ భక్తితో ద్విదిన సుందరకాండ పారాయణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించ బడింది ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుందర కాండ పారాయణం వల్ల మానసిక ప్రశాంతతతోపాటు సమాజంలో సద్భావన పెరుగుతుందని పేర్కొన్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒకే తాటిపైకి తీసుకువచ్చే శక్తి కలవని తెలిపారు కార్యక్రమంలో కాలనీ వాసులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో దూసుకు వెళ్తున్న ఎర్రం అనూష

**- 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక:**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టీటీ క్వార్టర్లు27 వార్డు అభ్యర్థి ఎర్రం అనూష సతీష్ కుమార్ కాంగ్రెస్, సిపిఐ, బలపరిచిన సిపిఎం అభ్యర్థి ఎర్రం అనూష సతీష్ కుమార్ ఇంటింటా ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తూ తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ఓటర్లకు కలిసి తనకు ఓటు వేయాలి అంటూ ఇంటింటా ప్రచారంలో భాగంగా ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో భాగంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, గణపురం మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, పైడిపల్లి రమేష్ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో తనతో పాటు అనుబంధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

## సీఎం సభ హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలన...!

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్**





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 తెలంగాణ పత్రిక:**

జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించే సభకుశుక్రవారం చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ పరిసర ప్రాంతాల భద్రత, వాహనాల పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు, అగ్నిమాపక చర్యలు తదితర అంశాల పై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతా యుతంగా విధులు నిర్వహించి సీఎం సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.

## తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన రైకోడ్ మండల్ ఎస్సై చైతన్య కుమార్ సార్ గారు




**తెలంగాణ పత్రిక రైకోడ్ మండలం: ఫిబ్రవరి:6న్యూస్**

ప్రతి నిమిషం ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడే తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన రైకోడ్ మండల్ ఎస్సై చైతన్యకుమార్ సార్ గారు. ఈ కార్యక్రమంలో అనేకమంది నాయకులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి





**- జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని వీడియో కాన్ఫరెన్స్**

**కామారెడ్డి , ఫిబ్రవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల 2026 సందర్భంగా పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్ల పై ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పిలతో సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు పకడ్బంది బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన, అజెండాలో భాగంగా పోలింగ్ బృందాల తయారీ, పోలింగ్‌కు అవసరమైన సామగ్రి పంపిణీ అంశాలపై విస్తృతంగా చర్చించారు. పోలింగ్ బృందాల నియామకం పారదర్శకంగా, సమర్థవంతంగా జరగాలని, ఎన్నికల సామగ్రి సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అబ్జర్వర్ అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు తో పాటు భోజనవసతి కల్పించాలని పోలింగ్ సిబ్బంది ఎలాంటి అసౌకర్యం లేకుండా విధులు నిర్వహించేలా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న 10 వార్డ్ కాంగ్రెస్







**- అన్ని సర్వేల్లో ముందంజలో ఉన్న 10 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్.కె చాంద్ పాషా**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 6**

జగిత్యాల పట్టణంలోని 10 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ఎస్.కె చాంద్ పాషా మిగతా అభ్యర్థుల కంటే ప్రచారంలో ముందంజలో దూసుకుపోతున్నారు.తనను గెలిపిస్తే వార్డును అభివృద్ధిలో జగిత్యాల పట్టణంలో ముందు వరుసలో ఉంచుతానని,వార్డు అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.వార్డులోని సమస్యలపై లోతైన అవగాహన గల వ్యక్తిగా ఎస్.కె చాంద్ పాషా గుర్తింపు ఉంది. గత కొన్నేళ్ళుగా వార్డులో ప్రధాన సమస్యలైనా డ్రైనేజీ,వీధి దీపాలు, సిసి రోడ్లు,మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసేవాడు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎస్.కె చాంద్ పాషా ను 10 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించుకుంటామని ప్రజలు ధీమా వ్యక్తం చేశారు.

# జనగామ జిల్లాలో పులి సంచారం

**- ఒంటరిగా బయటకు రావొద్దని గ్రామాల్లో చాటింపు**

**- మండెలగూడెం ప్రాంతంలో లేగదూడను చంపి తిన్న పులి**

**- సాయంత్రం ఐదు తర్వాత అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దన్న అధికారులు**



**(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 6**

తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లాలో పులి సంచరిస్తుందనే వార్తలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. మహారాష్ట్ర అడవుల నుంచి వచ్చిన పులి సిద్దిపేటలోని జగదేవ్‌పూర్, ఆలేరు మండలం మీదుగా జనగామ జిల్లాల్లోకి ప్రవేశించిందనే వార్తలతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని రఘునాథ్‌పల్లి మండలం, మండెలగూడెం గ్రామ సమీపంలో పులి సంచరిస్తున్నట్లు దాని అడుగుల ద్వారా గుర్తించినట్లు జనగామ మరియు హన్మకొండ అటవీ శాఖ అధికారి లావణ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండెలగూడం సమీపంలోని తండాలో పులి ఒక లేగదూడను చంపి తిన్నట్లు అధికారులు గుర్తించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారి సూచించారు.

**గ్రామాల్లో చాటింపు**

పులి సంచారం నేపథ్యంలో జనగామ జిల్లాల్లోని పలు గ్రామాల్లో చాటింపు వేశారు. పులి సమీప ప్రాంతాల్లో తిరుగుతున్నందున అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని, సాధ్యమైనంత వరకు గుంపులు గుంపులుగా రావాలని అధికారులు పలు గ్రామాల్లో చాటింపు వేశారు. ముఖ్యంగా, సాయంత్రం ఐదు తర్వాత అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. పశువులను ఇంటి వద్ద సంరక్షించుకోవాలని పేర్కొన్నారు. మండెలగూడెం, మచ్చుపహాడ్, కొత్తగూడెం, ఖిలాషాపురం తదితర గ్రామాల్లో చాటింపు వేశారు. జనగామ జిల్లాలోని లింగాల ఘనపురం, రఘునాథపల్లి, నర్మెట్ట, తరిగొప్పుల, దేవరప్పుల తదితర మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా సంచరించవద్దని అధికారులు, పోలీసులు సూచించారు. పులి సంచారానికి సంబంధించి సమాచారం తెలిస్తే అటవీ శాఖ అధికారులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అటవీ శాఖ అధికారి లావణ్య సూచించారు.